https://www.sreechakranews.com

# శ్రీచక్ర

SREECHAKRA TELUGU DAILY

సంపుటి 11 | సంచిక 101 | కర్నూలు | శుక్రవారం 22-05-2026

Published from Kurnool... Circulated by Andhra Pradesh, Telangana & New delhi



మరిన్ని కథనాల కోసం యూట్యూబ్‌లో ప్రసారమవుతున్న మీ SREECHAKRA NewsTVని వీక్షించవచ్చు. ప్లీజ్, సబ్‌స్క్రైబ్, లైక్.



## నెదర్లాండ్స్ ప్రధానికి ప్రధాని మోదీ అరుదైన కానుక



న్యూఢిల్లీ, మే 21: ప్రధాని నరేంద్ర మోదీ ఐదు దేశాల పర్యటన ముగించుకుని గురువారం ఉదయం భారత్ చేరుకున్నారు. ఈ విదేశీ పర్యటనలో భాగంగా నెదర్లాండ్స్‌లో ప్రధాని మోదీ పర్యటించారు. ఈ సందర్భంగా ఆ దేశ ప్రధాని రాబ్ జెట్టెన్‌కి చేపల ఆకృతితో ఉన్న మధుబని పెయింటింగ్‌ను బహుమతిగా ప్రధాని మోదీ అందజేశారు. ఈ మధుబని పెయింటింగ్ అత్యంత ప్రాచీనమైనది. ఈ పెయింటింగ్ భౌగోళిక గుర్తింపు పొందింది. జానపద కళను ప్రతిబింబించే ఈ పెయింటింగ్‌లు.. భారత్, నేపాల్‌లోని మిథిలా ప్రాంతంలో ఉంటాయి. పండగలు, వివాహాలు, ఆచార వ్యవహారాలు తదితర శుభకార్యాలకు సూచికగా ఈ పెయింటింగ్స్ వేస్తారు. ఈ మధుబని పెయింటింగ్స్‌కు సంబంధించిన మూలాలు భారతీయ పురాణాలు, జానపద కథల్లో ఉన్నాయి. పువ్వులు, పక్షులు, చెట్లు, చేపల వంటి ఆకృతుల ద్వారా దేవతలు, ప్రకృతితోపాటు రోజువారీ జీవిత దృశ్యాల ఈ పెయింటింగ్స్‌లో కనిపిస్తాయి. నెదర్లాండ్స్ ప్రధానికి ఈ కానుక ఇవ్వడం ద్వారా భారతీయ సంస్కృతి, ముఖ్యంగా మిథిలా కళారూపాన్ని పరిచయం చేసినట్లు అయిందనే చర్చ సాగుతోంది.




అమరావతి, మే 21: టీడీపీ అధినేత, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధ్యక్షతన తెలుగుదేశం పొలిట్‌బ్యూరో సమావేశం ముగిసింది. మహానాడు నిర్వహణ ప్రధాన అజెండాగా సమావేశంలో చర్చ జరిగింది. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ.. కార్యకర్తేఅధినేతఅనేదిమహానాడులో వినిపించాలన్నారు. మహిళలకు తెలుగుదేశం ఇస్తున్న ప్రాధాన్యం మహానాడు వేదికగా అందరికీ అర్థమయ్యేలా చాటాలని సూచించారు. సంప్రదాయ ఓటును జాగ్రత్తగా కాపాడుకోవాలన్నారు. జనాభాలో 50 శాతం ఉన్న బీసీలు పార్టీ ఆవిర్భావం నుంచి వెన్నుదన్నుగా ఉన్నారని చెప్పారు. బీసీల అభివృద్ధికి పార్టీ కట్టుబడి ఉందనే సందేశం స్పష్టంగా వెళ్లాలని నేతలకు తెలిపారు. హైబ్రిడ్ విధానంలో నిర్వహించే మహానాడును విజయవంతం చేయాలని టీడీపీ అధినేత పిలుపునిచ్చారు. రోజూ ఉదయం 9 గంటల నుంచే 2 రోజుల మహానాడును ప్రారంభిద్దామని అన్నారు. మండల స్థాయిలో నిర్వహిద్దామనే ప్రతిపాదనపైనా సమావేశంలో చర్చ జరగగా.. క్లస్టర్ స్థాయిలోనే నిర్వహించాలని నిర్ణయించినట్లు తెలిపారు. మహానాడులో ప్రవేశపెట్టే 19 తీర్మానాలకు పొలిట్‌బ్యూరో ఆమోదం తెలిపిందన్నారు. సమయపాలన పాటించాలని.. ప్రతి వక్తా తమకు కేటయించిన అంశంలో నిష్ణాతుడై సమయపాలన పాటిస్తూ విషయం సూటిగా చెప్పాలని ఆదేశించారు. మహానాడులో ప్రవేశపెట్టే తీర్మానాలపై సీఎం చంద్రబాబు పలు సూచనలు చేశారు.




**3-5 డిగ్రీల వరకు పెరిగిన ఉష్ణోగ్రతలు**
**వడగాడ్పులు, ఉక్కబోతతో జనం విలవిల**
**మాకవరపాలెంలో అత్యధికంగా 44.4 డిగ్రీలు నమోదు**
**17 మండలాల్లో 40 డిగ్రీలు దాటిన ఉష్ణోగ్రతలు**

అనకాపల్లి, మే 20 : వాయువ్య భారతం నుంచి రాష్ట్రం మీదుగా వేడి గాలులు వీస్తుండడంతో ఆ ప్రభావం జిల్లాపై పడింది. దీంతో పగటి ఉష్ణోగ్రతలు సాధారణం కంటే మూడు నుంచి ఐదు డిగ్రీలు ఎక్కువగా నమోదయ్యాయి. దీనికితోడు తీవ్ర వడగాడ్పులు వీచడంతో జనం అల్లాడిపోయారు. జిల్లాలో 24 మండలాలకుగాను 17 మండలాల్లో 40 డిగ్రీలకుపైబడి ఉష్ణోగత్రలు నమోదుకావడం వేసవి తీవ్రతకు అద్దం పడుతున్నది. మాకవరపాలెం మండలంలో రికార్డుస్థాయిలో 44.4 డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రత నమోదైంది. ఉదయం తొమ్మిది గంటల నుంచే ఎండ తీక్షణంగా కాయడంతోపాటు వేడి గాలులు వీచాయి. దీనికితోడు ఉక్కపోతతో జనం విలవిలలాడారు. మధ్యాహ్నం 12 గంటల నుంచి మూడు గంటల వరకు రహదారులు నిర్మానుష్యంగా మారాయి. వడగాడ్పుల కారణంగా వృద్ధులు, చిన్నారులు, గర్భిణులు ఇబ్బంది పడుతున్నారు. జిల్లాలో మరో నాలుగు రోజులపాటు ఉష్ణోగ్రతలు ఇంచుమించుగా ఇదే విధంగా నమోదు అవుతాయని, అందువల్ల ప్రజలు అప్రమత్తంగా వుండాలని అధికారులు సూచిస్తున్నారు. బుధవారం ఆయా మండలాల్లో నమోదైన గరిష్ఠ ఉష్ణోగ్రతలను పరిశీలిస్తే.. నర్సీపట్నంలో 43.6, నాతవరంలో 43.7, బుచ్చెయ్యపేటలో 42.2, రావికమతంలో 43.2, రోలుగుంటలో 43.3, చీడికాడలో 41.6, చోడవరంలో 41.6, దేవరాపల్లిలో 42.1, గొలుగొండలో 42.2, కె.కోటపాడులో 40.5, కశింకోటలో 42, మాడుగులలో 41.5, మునగపాకలో 40.6, ఎలమంచిలిలో 40.2, ఎస్.రాయవరంలో 40.1, అనకాపల్లిలో 39.7, పాయకరావుపేటలో 39.5, సబ్బవరంలో 38.7, రాంబిల్లిలో 37.9, అచ్యుతాపురంలో 39.7, నక్కపల్లిలో 39.5, పరవాడలో 36.2 డిగ్రీలు నమోదయ్యాయి.

## ఏపీలో భారీ పెట్టుబడుల దిశగా అడుగులు..

### ప్రాజెక్టుల పురోగతిపై సీఎం స్పెషల్ ఫోకస్



అమరావతి, మే 21 : ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన పెట్టుబడులు, పారిశ్రామిక ప్రాజెక్టుల పురోగతిపై కీలక సమీక్షా సమావేశంసచివాలయంలో జరిగింది. విశాఖ భాగస్వామ్య సదస్సులో కుదిరిన ఒప్పందాలు, అలాగే ఎస్ఐపీబీ ద్వారా ఆమోదం పొందిన ప్రాజెక్టుల అమలుపై మంత్రుల కమిటీతో సీఎం సమీక్షించారు. ఈ సమావేశంలో మంత్రి నారా లోకేశ్ నేతృత్వంలోని మంత్రుల కమిటీ.. ప్రాజెక్టుల పురోగతిపై సీఎం చంద్రబాబుకి వివరాలు అందించింది. ఇప్పటివరకు ఎస్ఐపీబీ ద్వారా రూ.11.47 లక్షల కోట్ల పెట్టుబడులతో మొత్తం 282 ప్రాజెక్టులకు ఆమోదం తెలిపినట్లు సీఎం వెల్లడించారు. పరిశ్రమలు ప్రారంభమయ్యేలా చర్యలు తీసుకోవాలి..రాష్ట్ర అభివృద్ధికి ఇవి కీలక మైలురాళ్లుగా నిలుస్తాయని సీఎం పేర్కొన్నారు. ఈ ప్రాజెక్టుల్లో ఇప్పటికే 114 ప్రాజెక్టులు గ్రౌండింగ్ దశకు చేరుకున్నాయని, వాటి ద్వారా భారీ స్థాయిలో ఉపాధి అవకాశాలు సృష్టించవచ్చని లోకేశ్ వివరించారు. పెట్టుబడిదారులతో కుదిరిన ఒప్పందాలు కేవలం పత్రాలకే పరిమితం కాకుండా అమలు చేసేలా చర్యలు చేపట్టాలని సీఎం స్పష్టం చేశారు.విశాఖలోనిర్వహించిన భాగస్వామ్య సదస్సులో కుదిరిన ఎంఓయూలకు సంబంధించిన ప్రాజెక్టులకు వేగంగా అనుమతులు మంజూరు చేయాలని,అవసరమైనభూకేటాయింపులుపూర్తిచేయాలని సీఎం చంద్రబాబు అధికారులకు ఆదేశించారు. ప్రాజెక్టులు త్వరగా గ్రౌండింగ్ దశకు చేరి పరిశ్రమలు ప్రారంభమయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. **యువతకు ఉద్యోగాలు కల్పించాలి..**రాష్ట్రానికి పెట్టుబడులు రావడం మాత్రమే కాకుండా, అవి వేగంగా అమలై యువతకు ఉద్యోగాలు కల్పించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని సీఎం చంద్రబాబు తెలిపారు. పెట్టుబడిదారులకు అనుకూల వాతావరణం కల్పించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. రాష్ట్రంలో పారిశ్రామిక అభివృద్ధి వేగవంతం చేయడం ద్వారా ఆర్థిక వృద్ధిని పెంచడమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతోందని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. ఈ సమీక్షా సమావేశానికి సీఎస్ సాయిప్రసాద్‌తో పాటు మంత్రులు పయ్యావుల కేశవ్, కందుల దుర్గేశ్, టీజీ భరత్, కొండపల్లి శ్రీనివాస్, బీసీ జనార్దన్ రెడ్డి, గొట్టిపాటి రవికుమార్, పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## చంద్రబాబు సిఎంగా ఉండడం ఎపి దురదృష్టం

**మావిగన్ పేరు చెబితే మూకుమ్మడి దాడులా**
**ఇప్పటికే అమరావతికి రూ.47,387 కోట్లు అప్పు**
**స్కామ్‌ల కోసం రాష్ట్ర ప్రజల వెన్ను విరుస్తున్న బాబు**
**పెట్రో, డీజిల్ కొరతతోనూ ప్రజలకు చంద్రబాబు మోసం**
**మీడియా సమావేశంలో మండిపడ్డ వైఎస్ జగన్**



అమరావతి,మే21(ఆర్ఎన్ఎ):చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉండటం ఏపీ చేసుకున్న దురదృష్టమని వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్ అన్నారు. ఏపీకి రాజధాని లేకుండా చేస్తున్నారని ఆరోపించారు. మావిగన్ అంటే బాబుకు గుండె ఆగిపోయేలా ఉంది. చంద్రబాబు నిర్ణయాలతో భవిష్యత్‌లో కూడా రాజధాని లేకుండా చేస్తున్నారని వైఎస్ జగన్ మండిపడ్డారు. వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్ గురువారం మీడియాతో మాట్లాడుతూ..'చంద్రబాబు కారణంగా ఏపీ ప్రజలు అష్టకష్టాలు పడుతున్నారు. ఇచ్చిన హామీలకు వెన్నుపోటు పొడిచారు. అమరావతిలో రోడ్లు, నీరు, డ్రైనేజీ, మౌలిక సదుపాయాలకే రూ. 2లక్షల కోట్లు ఖర్చు అవుతుంది. ఆచరణ సాధ్యం కాదని తెలిసినా అమరావతిపై ముందుకు వెళ్తున్నారు. స్కామ్‌ల కోసమే చంద్రబాబు ముందుకెళుతున్నారు. ఇప్పటికే అమరావతికి రూ. 47,387 కోట్లు అప్పు చేశారు. ఖజానా నుంచి రూ. 9200 కోట్లు ఖర్చు చేయబోతున్నారు. స్కామ్‌ల కోసం రాష్ట్ర ప్రజల వెన్ను విరుస్తున్నారు. ప్రశ్నిస్తే చంద్రబాబుకు బీపీ పెరుగుతోంది. రాష్ట్రానికి రాజధాని ఉండాలనే మావిగన్‌ను ప్రతిపాదించాం. రాష్ట్ర పరిస్థితుల దృష్ట్యా మావిగన్‌ను ప్రత్యామ్నాయంగా చూపించాం అన్నారు. అమరావతి అయితే జీరో నుంచి మొదలుపెట్టాలి. చంద్రబాబు స్కామ్‌ల కోసం ఏపీని ఇబ్బంది పెడుతున్నారు. ప్రజలకు కూడా మావిగన్‌కు మద్దతు పలికారు. అది తట్టుకోలేక చంద్రబాబు ఇష్టం వచ్చినట్టు మాట్లాడుతున్నారు. మంత్రులతో కూడా బూతులు మాట్లాడిస్తున్నారు. రూ. 1200 కోట్లతో అసెంబ్లీ, హైకోర్టు, సెక్రటేరియట్ ఉన్నా మళ్లీ అన్నీ కొత్తగా కడతానంటున్నారు. కొత్తగా నిర్మిస్తున్న 5 బిల్డింగ్‌ల నిర్మాణం పేరుతో చంద్రబాబు దోపిడీ చూస్తే ప్రజలు నివ్వెరపోతున్నారు. భవన డిజైన్లకే రూ. 401 కోట్లు. ఈ ఐదు బిల్డింగులకు అయ్యే మొత్తం ఖర్చు రూ. 10,665 కోట్లు.. అంటే ప్రస్తుతం చదరపు అడుగుకు రూ. 20,427?. వాటి ఫర్నీచర్, ఇంటీరియర్ ఇంకా అదనపు ఖర్చులన్నమాట.. అంటే చదరపు అడుగుకు రూ. 30 వేలు దాటుతుందన్న మాట. మళ్లీ ఇవే నిర్మాణాలకు కొత్త టెండర్లు పిలిచారు.. కానీ, పాత వాళ్లకే ఇచ్చారు. ÷వ్‌స్టార్ హోటల్స్‌కు కూడా చదరపు అడుగు రూ. 4,500 లోపే!. తెలంగాణలో రూ. 615 కోట్లతో కేసీఆర్ సచివాలయం కట్టారు. మన సెక్రటేరియట్‌కు మాత్రం ఇంత ఖర్చా? ఎందుకు?. కొత్త అసెంబ్లీ, కొత్త హైకోర్టు అంటూ మళ్లీ భారీగా ఖర్చు చేయబోతున్నారు. ఇదంతా విచ్చలవిడిగా చేస్తున్న దోపిడీనే' అని తెలిపారు. ప్రతిపక్ష పార్టీగా గత రెండేళ్లుగా తాము ముఖ్యమంత్రి చంద్రబాబును ప్రశ్నిస్తున్నామని జగన్ తెలిపారు. ఎన్నికల సమయంలో ప్రకటించిన సూపర్ సిక్స్, సూపర్ సెవెన్‌తో పాటు మొత్తం 143 హామీల అమలు గురించి ప్రజలు కూడా సమాధానం కోరుతున్నారని అన్నారు. పెట్రోలు, డీజిల్ ధరలు తగ్గిస్తామని ఎన్నికల ముందు ఇచ్చిన హామీని చంద్రబాబు నిలబెట్టుకోలేదని జగన్ విమర్శించారు. 2014–19 మధ్య కాలంలో కోవిడ్ వంటి క్లిష్ట పరిస్థితులు లేకపోయినా, 2015 ఫిబ్రవరిలో లీటర్‌కు రూ. 4 చొప్పున పెట్రోలు, డీజిల్‌పై అదనపు భారం మోపారని గుర్తు చేశారు.

అయితే తమ ప్రభుత్వ హయాంలో కోవిడ్ వంటి విపత్కర పరిస్థితులు ఉన్నప్పటికీ, చంద్రబాబు పెంచిన దానికంటే కేవలం ఒక్క రూపాయి మాత్రమే అదనంగా పెంచామని జగన్ పేర్కొన్నారు. ఆ సమయంలో చంద్రబాబు, పవన్ కల్యాణ్, లోకేష్ తీవ్ర విమర్శలు చేశారని అన్నారు.ఎన్నికల ముందు అధికారంలోకి వస్తే పెట్రోలు, డీజిల్‌పై ఉన్న పన్నులను తగ్గించి ధరలు తగ్గిస్తామని చంద్రబాబు హామీ ఇచ్చారని జగన్ గుర్తు చేశారు. అదే విషయాన్ని ఎన్నికల మేనిఫెస్టోలో కూడా పొందుపరిచారని అన్నారు. ప్రస్తుతం పెట్రోలు, డీజిల్‌పై ఇప్పటికే రూ. 4 వరకు అదనపు భారం పెరిగిందని ఆరోపించిన జగన్, చంద్రబాబు గతంలో చెప్పిన మాటల ప్రకారం ఇప్పుడు లీటర్‌కు కనీసం రూ. 8 తగ్గించాలి కదా అని ప్రశ్నించారు. ÷ూష్ట్రంలో ఇటీవల ఏర్పడిన పెట్రోలు, డీజిల్ కొరతపై కూడా జగన్ తీవ్ర విమర్శలు చేశారు. ఏప్రిల్ చివరి వారంలో రాష్ట్రవ్యాప్తంగా ప్రజలు పెట్రోలు బంకుల వద్ద బారులు తీరారని గుర్తు చేశారు. ఇలాంటి పరిస్థితుల్లో ప్రజల అవసరాలు తీర్చాల్సిన ముఖ్యమంత్రి, అమరావతి కాంట్రాక్టర్లకు రిటైల్ అవుట్‌లెట్ల నుంచి పెట్రోలు, డీజిల్ ఇవ్వాలని కేంద్రానికి లేఖ రాయడం దారుణమని జగన్ వ్యాఖ్యానించారు. బల్క్‌లో డీజిల్ కొనుగోలు చేస్తే ధర రూ. 150 పైగా ఉంటుందని, కానీ రిటైల్ ధర రూ. 101 మాత్రమే ఉండటంతో కొందరికి లాభం చేకూర్చే ప్రయత్నం జరిగిందని ఆరోపించారు. వ్యవహారంపై కేంద్ర ప్రభుత్వం కూడా స్పందించిందని జగన్ తెలిపారు. రిటైల్ అవుట్‌లెట్ల నుంచి కమర్షియల్ అవసరాలకు ఇంధనం వాడకూడదని కేంద్రం స్పష్టం చేస్తూ రాష్ట్రానికి లేఖ రాసిందని పేర్కొన్నారు. ప్రజా సమస్యలపై స్పందించకుండా సంక్షోభ సమయంలో కూడా స్కామ్‌లకు పాల్పడుతున్నారని ప్రభుత్వం పై జగన్ విమర్శలు గుప్పించారు.

## దేశం అభివృద్ధి కోసం మోడీ తీసుకునే నిర్ణయాన్ని రాహుల్ ఆర్థిక తుఫాన్ అని పేర్కొనడం విడ్డూరం

### బీజేపీ రాష్ట్ర మీడియా ప్రతినిధి డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి



మార్కాపురం మే 22 (శ్రీ చక్ర)మార్కాపురం.పశ్చిమాసియాలో నెలకొన్న ప్రత్యేక పరిస్థితుల కారణంగా దేశ ప్రజలను మేల్కొలిపి, దేశ అభివృద్ధి కోసం ప్రధాని మోడీ పొదుపు చర్యలు తీసుకోవాలని పిలుపునిస్తే, .దాన్ని భూతద్దంలో చూపిస్తూ దేశంలో "ఆర్థిక తుపాన్" రాబోతోందని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ పేర్కొనడం విడ్డూరంగా ఉందని బీజేపీ రాష్ట్ర మీడియా ప్రతినిధి డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి ఆయనపై తీవ్రంగా ధ్వజమెత్తారు. దేశం ఆర్థికంగా ఎదుగుతుంటే కాంగ్రెస్ నేతలకు మాత్రం ప్రతిసారీ 'తుపాన్'లే కనిపిస్తున్నాయని,ప్రజలు మాత్రం మోదీ నాయకత్వంలో అభివృద్ధి గాలిని ఆస్వాదిస్తున్నారని అన్నారు.. దేశం ప్రపంచంలో నాలుగో అతిపెద్ద ఆర్థిక శక్తిగా ఎదుగుతుంటే.. కాంగ్రెస్‌కు మాత్రం ఇంకా కలల్లోనే సంక్షోభాలు కనిపిస్తున్నాయని సెటైర్ వేశారు.. రాహుల్ వ్యాఖ్యలు ప్రజల్లో లేని భయాందోళనలు సృష్టించే ప్రయత్నమేనని అన్నారు.. ప్రపంచవ్యాప్తంగా ఆర్థిక ఒత్తిడులు, యుద్ధ పరిస్థితులు ఉన్నప్పటికీ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో భారత్ ఆర్థికంగా బలంగా ముందుకు సాగుతోందన్నారు. ప్రపంచంలో వేగంగా పెరిగిన అభివృద్ధి చెందుతున్న దేశాల్లో భారత్ ఒకటిగా నిలవడం కేంద్ర ప్రభుత్వ సమర్థవంతమైన పాలనకు నిదర్శనమని పేర్కొన్నారు. ఇది ఓర్చుకోలేక దేశ ప్రజల్లో అశాంతి సృష్టించే విధంగా ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ మాట్లాడుతున్నారని మండిపడ్డారు. ఎప్పటికప్పుడు నిరాధార ఆరోపణలతో దేశ ప్రతిష్టను దెబ్బతీయాలని ప్రయత్నించడం బాధాకరమన్నారు. కాంగ్రెస్ పాలనలో జరిగిన అవినీతి, ఆర్థిక అక్రమాలు దేశాన్ని వెనక్కి నెట్టాయని? నేడు మోదీ ప్రభుత్వం పారదర్శక పాలనతో దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తోందన్నారు. పేదల సంక్షేమం, మౌలిక వసతులు, ఉపాధి అవకాశాలు, రైతు సంక్షేమం, మహిళా సాధికారత వంటి రంగాల్లో కేంద్ర ప్రభుత్వం ఎన్నో కీలక నిర్ణయాలు తీసుకుంటోందని తెలిపారు. ప్రజలు కాంగ్రెస్ తప్పుడు ప్రచారాన్ని నమ్మే పరిస్థితిలో లేరని, మోదీ నాయకత్వంలో దేశ భవిష్యత్తుపై పూర్తి విశ్వాసంతో ఉన్నారని బిజెపి రాష్ట్ర మీడియా ప్రతినిధి డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి స్పష్టం చేశారు.

## నేటివ్ అరకు కాఫీ కేంద్రాన్ని ప్రారంభించిన టిడిపి ఇన్చార్జ్ ఎన్. రాఘువేంద్ర రెడ్డి




మంత్రాలయం , మే 21,(శ్రీచక్ర) : నియోజకవర్గ కేంద్రమైన మంత్రాలయంలో ప్రభుత్వం సబ్సిడీతో నూతనంగా పెట్టిన నేటివ్ అరకు కాఫీ కేంద్రాన్ని మంత్రాలయం టిడిపి నియోజకవర్గ ఇన్చార్జ్ ఎన్ రాఘువేంద్రరెడ్డి గురువారం రిబ్బన్ కట్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గిరిజనలు పండిచిన పంటల అభివృద్ధి కొరకు మరియు డ్వాక్రా మహిళలకు అభివృద్ధి రాష్ట్ర ప్రభుత్వం చేయుత అందించే ఉద్దేశ్యంలో భాగంగా మంత్రాలయంలోని వినాయక గ్రామ సమైక్య పొదుపు సంఘం సభ్యురాలు అయిన ఈశ్వరమ్మకు రూ. 6 లక్షల మంజూరు కావడంతో అరకు కాఫీ కేంద్రాన్ని ప్రవేశపెట్టడం జరిగిందని , ప్రభుత్వం తరఫున 30 శాతం సబ్సిడీతో ఏపిజిపి బ్యాంకు ద్వారా రుణాలు మంజూరు చేసిందన్నారు. కర్నూలు జిల్లా లోనే మొదటి అరకు కాఫీ కేంద్రాన్ని నేటివ్ ఆర్గానిక్ కాఫీ సౌజన్యంతో కలిసి ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పొదుపు మహిళలు అన్ని రంగాలలో ముందుండాలని సంకల్పంతో రాష్ట్ర ముఖ్యమంత్రి ఈ పథకాన్ని ప్రవేశపెట్టడం జరిగిందన్నారు . అంతకుముందు ఈశ్వరమ్మ దంపతులు టీడీపీ ఇన్చార్జ్ రాఘవేంద్ర రెడ్డి కి శాలువా కప్పి పూలమాలలు వేసి సన్మానించారు.ప్రత్యేకంగా తయారు చేసిన అరకు టీని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఏపిజిపి బ్యాంకు మేనేజర్ సత్యజయకృష్ణ, ఫిల్డ్ అసిస్టెంట్ వెంకట , ఏపియం రాజశేఖర్ , ఖాజ , బసవరాజు , టీడీపీ పట్టణ అధ్యక్షుడు వరదరాజు , మండల సెక్రటరీ కమ్మసాలి నరసింహ , యంపిటిసి బోయ వెంకటేష్ , సొసైటీ డైరెక్టర్ డిసి తిమ్మప్ప , సీనియర్ నాయకుడు అశోక్ రెడ్డి , యువ నాయకులు రచ్చుమర్రి విజయకు మార్ ,మఱ్ఱి శివ కుమార్ , పొదుపు సంఘం మహిళలు పాల్గొన్నారు.

# యూరియాను బ్లాక్ మార్కెట్కు తరలించి అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవు,

### - ఎమ్మిగనూరులో ఎరువుల దుకాణాలలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించిన జాయింట్ కలెక్టర్,





ఎమ్మిగనూరు, మే, 21 (శ్రీ చక్ర) :-ఎమ్మిగనూరు ఎరువులు దుకాణాలలో యూరియా అమ్మకాల్లో తేడాలు వస్తే కఠిన చర్యలు తప్పవని జిల్లా జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్ పేర్కొన్నారు.గురువారం ఎమ్మిగనూరు పట్టణంలోని గురు రాఘవేంద్ర ట్రేడర్స్, శ్రీ వెంకట రాజరాజేశ్వరి ట్రేడర్స్, పలు ఎరువుల దుకాణాలను జాయింట్ కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. రైతులకు నాణ్యమైన ఎరువులు సరైన ధరలకు అందుతున్నాయా లేదా అన్న దానిపై క్షేత్రస్థాయిలో వ్యవసాయ శాఖ అధికారులు పరిశీలించాలన్నారు.ఈ సందర్భంగా దుకాణాలలో నిల్వలు, విక్రయ రికార్డులు, స్టాక్ రిజిస్టర్లు, ధరల పట్టికలు, లైసెన్సుల నిర్వహణ తదితర అంశాలను జాయింట్ కలెక్టర్ క్షుణ్ణంగా పరిశీలించారు.ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ తనిఖీల సమయంలో కొన్ని దుకాణాల్లో రికార్డుల నిర్వహణలో లోపాలు, స్టాక్ వివరాల్లో వ్యత్యాసాలు, నిబంధనలకు విరుద్ధంగా కొన్ని షాపులలో నిర్వహణ వంటి లోపాలు గుర్తించినట్లు జాయింట్ కలెక్టర్ తెలిపారు. ఈ అంశంపై సమగ్ర నివేదికను త్వరలోనే సమర్పించాల్సిందిగా ఎమ్మిగనూరు వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులను జిల్లా జాయింట్ కలెక్టర్ ఆదేశించారు. నివేదిక ఆధారంగా సంబంధిత దుకాణాలపై తదుపరి చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. ఎరువుల దుకాణ యజమానులు రైతులను మోసం చేసే విధంగా ఎవరైనా వ్యవహరిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని జాయింట్ కలెక్టర్ హెచ్చరించారు.ఎరువుల విక్రయంలో పారదర్శకత పాటించాలని, ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే రైతులకు ఎరువుల బస్తాలను అందించాలని ఎరువుల దుకాణదారులకు సూచించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వ్యవసాయ శాఖ అధికారులు నిరంతరం పర్యవేక?8:21 జూఎ, 21/5/2026 +91 97038 60909: పర్యవేక్షణ కొనసాగించాలని జాయింట్ కలెక్టర్ ఆదేశించారు. ఎరువులు దుకాణ యజమానులు సకాలంలో రైతులకు ఎరువులను పంపిణీ చేసి, ప్రభుత్వం నిర్ణయించిన ఎమ్మార్పీ ధరలకే ఎరువులను పంపిణీ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ శ్రీనివాసులు, ఎమ్మిగనూరు వ్యవసాయశాఖ అధికారి ఖాద్రీ, తదితరులు పాల్గొన్నారు.

## : రీ-సర్వే ప్రక్రియను పకడ్బందీగా,పారదర్శకంగా నిర్వహించాలని సర్వేర్లకు ఆదేశాలు,

× - నందవరం గ్రామంలో గ్రౌండ్ ట్రూతింగ్ ప్రక్రియను క్షేత్రస్థాయిలో పరిశీలించిన జాయింట్ కలెక్టర్,

× - రైతుల సమస్యలను తెలుసుకొని, సర్వే సిబ్బందికి పలు సూచనలు సూచించిన జేసీ,





ఎమ్మిగనూరు, మే, 21 (శ్రీ చక్ర) :-రీ-సర్వే ప్రక్రియను పకడ్బందీగా పారదర్శకంగా పూర్తి చేయాలని సర్వే సిబ్బందికి జిల్లా జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్ పేర్కొన్నారు.గురువారం నందవరం మండలం నందవరం గ్రామంలో కొనసాగుతున్న భూ రీ-సర్వే గ్రౌండ్ ట్రూతింగ్ పనులను జాయింట్ కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామంలోని వ్యవసాయ భూములను సందర్శించి, సర్వే ప్రక్రియను ప్రత్యక్షంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్...భూ సరిహద్దుల నిర్ధారణ, ఫీల్డ్ మ్యాపింగ్, రికార్డుల పరిశీలన వంటి అంశాలపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. రైతులతో నేరుగా మాట్లాడి, సర్వే సందర్భంగా ఎదురవుతున్న సమస్యలు, సందేహాలను తెలుసుకొని వాటి పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న రీ-సర్వే కార్యక్రమం రైతులకు భూసంబంధిత వివాదాలు లేకుండా స్పష్టమైన హక్కులు కల్పించడమే లక్ష్యమని పేర్కొన్నారు. సర్వే ప్రక్రియ పూర్తి పారదర్శకతతో, ఖచ్చితత్వంతో నిర్వహించాలని ఆదేశించారు. గ్రౌండ్ ట్రూతింగ్ ప్రక్రియలో ఎలాంటి పొరపాట్లు జరగకుండా ప్రతి వివరాన్ని క్షుణ్ణంగా పరిశీలించాలని, రైతుల సమక్షంలోనే భూ సరిహద్దులను నిర్ధారించాలని సర్వే బృందానికి సూచించారు. ప్రజలతో మర్యాదపూర్వకంగా వ్యవహరిస్తూ, వారి అభ్యంతరాలను వెంటనే నమోదు చేసి పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. రీ-సర్వే పనులను నిర్దేశిత గడువులోగా పూర్తి చేసి, భూ రికార్డులను ఆధునీకరించే దిశగా అధికారులు సమన్వయంతో పనిచేయాలని జాయింట్ కలెక్టర్ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో తహశీల్దార్ అబ్దుల్ వహాబ్ , ఉప తహశీల్దార్ మహేష్, డిప్యూటీ ఇన్స్పెక్టర్ ఆఫ్ సర్వేయర్ శ్రీనివాస రాజు, రెవెన్యూ సర్వే అధికారులు, గ్రామ రైతులు పాల్గొన్నారు.

## శ్రీసిటీని సందర్శించిన మహారాష్ట్ర విద్యార్థులు'ఏక్ భారత్ శ్రేష్ట్ భారత్' చొరవతో పారిశ్రామిక అభివృద్ధిపై అవగాహన




శ్రీసిటీ, మే 21(శ్రీచక్ర): కేంద్ర విద్యా మంత్రిత్వ శాఖ చొరవతో 'ఏక్ భారత్ శ్రేష్ట్ భారత్' యువసంఘం కార్యక్రమంలో భాగంగా మహారాష్ట్రకు చెందిన వివిధ విద్యాసంస్థల నుంచి 50 మంది విద్యార్థులు, అధ్యాపకులు గురువారం శ్రీసిటీని సందర్శించారు. శ్రీసిటీ వేగవంతమైన పారిశ్రామిక అభివృద్ధి, ఆర్థిక వ్యవస్థపై ప్రత్యక్ష అవగాహన కల్పించడం లక్ష్యంగా మహారాష్ట్రలోని 29 జిల్లాల నుంచి పర్యటనకు విచ్చేసిన విద్యార్థులకు శ్రీసిటీ వైస్ ప్రెసిడెంట్ (కస్టమర్ రిలేషన్స్) రమేష్ కుమార్ సాదర స్వాగతం పలికి, శ్రీసిటీ పారిశ్రామిక ప్రగతి, ప్రత్యేకతలను వివరించారు. అనంతరం విద్యార్థులతో ముఖాముఖి చర్చల్లో పాల్గొన్న శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి, దేశ సమైక్యతను చాటిచెబుతూ దేశంలోని విభిన్న ప్రాంతాలు, సంస్కృతులు, సాంప్రదాయాలను విద్యార్థులకు పరిచయం చేసే ఈ మంచి కార్యక్రమానికి శ్రీసిటీని ఎంపిక చేయడం తాము గౌరవప్రదంగా భావిస్తున్నాం అన్నారు. వెనుకబడిన ప్రాంతం నుంచి అద్భుత ఆర్థిక కేంద్రంగా శ్రీసిటీ పరిణామం చెందిన తీరును వివరిస్తూ, ప్రస్తుతం 31 దేశాలకు చెందిన 250కిపైగా సంస్థలకు నిలయంగా ఆటోమొబైల్, ఎలక్ట్రానిక్స్, ఎఫ్ఎంసీజీ , ఇంజినీరింగ్, లాజిస్టిక్స్ వంటి రంగాల్లో విశేష అభివృద్ధి సాధించిందని తెలిపారు. పలు ఏసీ కంపెనీల ఏర్పాటుతో ఇండియా 'కూల్ క్యాపిటల్' గా మారిందన్నారు. 80 వేల కోట్ల పెట్టుబడులు, 60 వేల కోట్లకు పైగా ఎగుమతుల సామర్థ్యంతో "మేక్ ఇన్ ఇండియా ఫర్ ది వరల్డ్" లక్ష్యానికి అనుగుణంగా ఉత్పత్తులను తయారు చేస్తూ 75 వేల మందికి పైగా ఉపాధి కల్పిస్తున్నాయని, అందులో దాదాపు సగం మంది మహిళలేనని తెలిపారు. 'యువసంఘం' కార్యక్రమంపై స్పందిస్తూ యువతకు నైపుణ్యాభివృద్ధి, ఉపాధి అవకాశాల కల్పనపై శ్రీసిటీ ప్రత్యేక దృష్టి సారిస్తోందని పేర్కొన్నారు. ముఖాముఖిలో ఎంతో ఆసక్తితో శ్రీసిటీ సామాజిక వసతులు, పారిశ్రామిక అనుకూల వాతావరణం, సుస్థిరత, ఉపాధి అవకాశాలు తదితర పలు అంశాలను తెలుసుకున్న విద్యార్థులు, అనంతరం శ్రీసిటీ పరిసరాలను తిలకించారు. ప్రపంచ శ్రేణి సదుపాయాలు, పేరుగాంచిన పరిశ్రమలు, చక్కని వాతావరణం తమనెంతగానో ఆకట్టుకుందని ఈ సందర్భంగా విద్యార్థులు తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. తమ అధ్యయనానికి, భవిష్యత్ ప్రణాళికలకు ఈ పర్యటన ఎంతో ఉపయోగకరమన్న వారు, తమకు ఆతిధ్యమిచ్చిన శ్రీసిటీ యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు. కాగా, "ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్" అనేది భారత ప్రభుత్వంచే ప్రారంభించబడిన వినూత్న పథకం. దేశంలోని వివిధ ప్రాంతాలలో ఉన్న సాంస్కృతిక సంబంధాల ద్వారా ఐక్యతను పెంపొందించడం, వివిధ ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజల మధ్య సంబంధాలను మెరుగుపరచడం ఈ పథకం లక్ష్యం. ఆంధ్రప్రదేశ్ నుంచి తిరుపతి ఐఐటీ ని ఈ కార్యక్రమానికి నోడల్ ఇన్స్టిట్యూట్ గా గుర్తించారు.


## క్రీ.శే.శ్రీదేవమ్మ ఉత్తర క్రియల్లో పాల్గొన్న గూడూరు ఎమ్మెల్యే పాశం.సునీల్ కుమార్



కోట : మే 21 (శ్రీ చక్ర):కోట పట్టణంలోని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు తూపిలి.రాధాకృష్ణా రెడ్డి పెద్దమ్మ క్రీ.శే. శ్రీ దేవమ్మ ఉత్తర క్రియల్లో భాగంగా గూడూరు ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ పాల్గొని ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఈ కార్యక్రమంలో తిరుపతి పార్లమెంట్ మైనార్టీ నాయకులు షేక్.జలీల్ అహ్మద్,మాజీ మండలాధ్యక్షుడు మద్దాలి. సర్వోత్తమ రెడ్డి,పెన్నక్కచెరువు ఆయకట్టు ప్రెసిడెంట్ నెల్లూరు మోహన్ రెడ్డి,వెంకన్నపాలెం సర్పంచ్ కోకర్ల మధు యాదవ్,షేక్. నౌషద్ భాష,దారా సురేష్, తదితర టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## వన్ మంత్ వన్ విలేజ్ ఫోర్ విజిట్స్ ను సద్వినియోగం చేసుకోండి

### మాట్లాడుతున్న కోట తాహసిల్దార్ కే.జే జే రావు



కోట : మే 21 (శ్రీ చక్ర):కోట మండలంలోని కేశవరం పంచాయతీ పరిధిలో ఉన్న సిద్దమ్మ కండ్రిగ గ్రామంలో స్థానిక తహసీల్దార్ కటారి.జయ జయ రావు ఆధ్వర్యంలో వన్ మంత్ వన్ విలేజ్ ఫోర్ విజిట్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా గ్రామంలోని ప్రజలు పలు సమస్యలపై అర్జీలను అందజేయడం జరిగింది. అనంతరం అర్జీలను పరిశీలించిన అధికారులు పలు అర్జీలకు తక్షణమే పరిష్కారం చేయడం జరిగిందని,అదేవిధంగా తదితర సమస్యలను పరిశీలించి పరిష్కారం చేయబడుతుందని అధికారులు తెలియజేశారు. అంతేకాకుండా ఈ గ్రామంలో నాలుగు దఫాలు గ్రామ సభలు నిర్వహించబడతాయని స్థానిక ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో తాహసిల్దార్ కటారి.జయ జయ రావు, ఎంపీడీవో దిలీప్ కుమార్ నాయక్, చిట్టేడు సొసైటీ చైర్మన్ చాపల. శ్రీనివాసులు,ఆర్ ఐ ప్రసాద్,సర్వేయర్ సుమలత, విఆర్ఓ పోలయ్య,

## 6 ఎకరాల గడ్డి వాము దగ్ధం

కోట : మే 21 (శ్రీ చక్ర): ప్రమాదవశాత్తు గడ్డివాము దగ్ధమైన ఘటన మండలంలోని గూడలి గ్రామంలో గురువారం చోటు చేసుకుంది. కోట అగ్ని మాపక శాఖ అధికారులు మేరకు ప్రమాదవశాత్తు గుర్తు తెలియని వారు పొగ త్రాగి గడ్డి వాము వైపు వేయడంతో ఓజిలి రమణయ్య కు చెందిన 6 ఎకరాల గడ్డివాము కు నిప్పు అంటుకుని మంటలు రావడం జరిగిందని అగ్ని మాపక అధికారులు తెలిపారు. అయితే సమాచారం అందుకున్న అగ్ని మాపక సిబ్బంది హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకుని మంటలను అదుపు చేశారు




# ఉత్సాహంగా ఉల్లాసంగా లోకా ఫౌండేషన్ వాలీబాల్ టోర్నమెంట్ పోటీలు



వరదయ్యపాలెం మే 20(శ్రీ చక్ర) వరదయ్యపాలెంలోని శ్రీచెంగాలమ్మ ఆలయం సమీపంలో గురువారం లోకా ఫౌండేషన్ ఆధ్వర్యంలో వాలీబాల్ టోర్నమెంట్ పోటీలు యువత ఉత్సాహం ఉల్లాసం నడుమ ఘనంగా ప్రారంభం అయింది.గురువారం జరిగిన పోటీల్లో 17 జట్లు పాల్గొనగా, ఆయా జట్లు నడుమ హోరాహోరీగా రసవత్తరంగా ఉత్కంఠభరితంగా సాగింది. ఈ పోటీలను లోకా ఫౌండేషన్ ప్రతినిధి అరుణ్ దాసాజీ లాంఛనంగా ప్రారంభించారు.కార్యక్రమంలో పీడీలు బందిల కుమార్, మనోహర్, కిరణ్, మనోజ్, సురేంద్ర, బెనర్జీ, రేవంత్, ప్రతినిధులు శరత్, అబ్దుల్ తదితరులు పర్యవేక్షించారు..

## ప్రతిభ గల విద్యార్థిని అభినందించిన ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం





వరదయ్యపాలెం మే 20(శ్రీ చక్ర) సత్యవేడు నియోజకవర్గ శాసనసభ్యులు కోనేటి ఆదిమూలం అభిమాని వరదయ్య పాలెం మండలం మరదవాడకు చెందిన టీడీపీ నాయకుడు పుట్టయ్య కుమార్తె రాష్ట్రంలో 56 వ ర్యాంకు సాధించినందుకు అభినందనలు తెలిపారు. ఎమ్మెల్యే ఆదిమూలం ఎస్సీ సామాజిక కులానికి చెందిన ఒక అమ్మాయి రాష్ట్ర స్థాయిలో రికార్డు సాధించడంలా కృషి చేసినందుకు అభినందనలు తెలుపుతూ వారి కుటుంబ సభ్యులకు కూడా అభినందనలు తెలిపారూ. ఇలాంటి అవార్డులు మరి ఎన్నో పొందాలని ఆ విద్యార్ధిని దీవించారు . ఏపీ పీజీ ఈసెట్ ఫలితాల్లో,ఎస్కేయూ ఫార్మసీ కళాశాల విద్యార్థి వై.గీత రాష్ట్ర స్థాయిలో ఆరో ర్యాంకు సాధించి ప్రతిభచాటింది. అలాగే మదన మంజుల రాష్ట్ర స్థాయిలో 56వ ర్యాంకు, పి.హేమలత బి.భారతి 135వ ర్యాంకు, జె.యోగేంద్ర 162వ ర్యాంకు, బి దుర్గ 218వ ర్యాంకు సాధించారు. ఈ సందర్భంగా వారిని ఫార్మసీ కళాశాల ప్రిన్సి పాల్ డాక్టర్ సోమశేఖర్ అభినందించారు.

## భూమా మౌనికకు దారేది...

కర్నూలు, మే 21,భూమా మౌనిక రెడ్డి రాజకీయ అరంగేట్రం ఖాయం అని తేలిపోయింది. ఈ విషయాన్ని స్వయంగా సినీ నటుడు ఆమె భర్త మంచు మనోజ్ వెల్లడించారు. భూమా మౌనికా రెడ్డికి రాజకీయాలు కొత్త కాదని ఆయన చెప్పుకొచ్చారు. భూమా నాగిరెడ్డి శోభా నాగిరెడ్డి వారసురాలిగా ఆమె భవిష్యత్తులో ప్రత్యక్ష రాజకీయాల్లోకి అడుగు పెట్టబోతున్నారు అని మనోజ్ సంచలన ప్రకటన చేశారు. దీంతో రాయల సీమ రాజకీయాలతో పాటు కర్నూల్ ఆళ్ళ రాజకీయాల్లో కొత్త చర్చ వేడిగా వాడిగా రాజుకుంటోందివిషయానికి వస్తే భూమా కుటుంబానికి కర్నూలు జిల్లాలో ఎంతటి పేరు ప్రఖ్యాతులు ఉన్నాయో అందరికీ తెలిసిందే. రాజకీయంగా ఆ కుటుంబం జిల్లాలో కీలక పాత్ర పోషించింది. భూమా నాగిరెడ్డి శోభా నాగిరెడ్డి దంపతులు రాజకీయాల్లో తమదైన శైలిలో ప్రాధాన్యతతో కూడిన పాత్ర పోషించారు. వారు దివంగతులు కావడంతో ఆ కుటుంబంలో బిడ్డలు ఇపుడు రాజకీయంగా తమ అవకాశాల కోసం ఎవరి ప్రయత్నాలలో వారు ఉన్నారు. ఇప్పటికే భూమా నాగిరెడ్డి దంపతుల రాజకీయ వారసురాలిగా రంగ ప్రవేశం చేసిన అఖిల ప్రియ రెండు సార్లు ఎమ్మెల్యేగా గెలిచారు..గత తెలుగుదేశం ప్రభుత్వంలో మంత్రి కూడా అయ్యారు. ప్రస్తుతం ఆమె ఆళ్ళగడ్డ సిట్టింగ్ ఎమ్మెల్యేగా టీడీపీ తరపున ఉంటూ గట్టి పట్టు సాధించారుఇదిలా ఉంటే భూమా నాగిరెడ్డి దంపతుల రెండవ కుమార్తె మౌనిక రెడ్డి ఇప్పుడు రాజకీయాల వైపు చాలా ఆసక్తిగా చూస్తున్నారు అని అంటున్నారు. మంచు మనోజ్ ఈ విషయాని ధృవీకరించడంతో పాటు మౌనికా రెడ్డిది రాజకీయ కుటుంబమే అని స్పష్టం చేయడంతో భూమా మౌనిక రెడ్డి రాజకీయానికి తెర లేచినట్లు అయింది. భూమా కుటుంబంలో ఇద్దరు ఆడబిడ్డలు ఒక సోదరుడు రాజకీయ వారసత్వం విషయంలో పోటీ పడే పరిస్థితి వచ్చిందా అన్న చర్చ కూడా ఉంది. అయితే అఖిలప్రియకు గతంలో మౌనికా రెడ్డి రాజకీయంగా అండగా నిలిచి ఆమె విజయం వెనక ఉన్నారు. ఇక వారి సోదరుడు జగద్విఖ్యాత రెడ్డి కూడా అఖిలప్రియ వెంట ఉన్నారు. మౌనికా రెడ్డి రాజకీయాల్లోకి వస్తే ఆమె దారి ఏ వైపు అన్నది పెద్ద ప్రశ్నగా ఉంది. ఇక భూమా మౌనిక రెడ్డి రాజకీయంగా తన సొంత దారిలో వెళ్తారా అన్నది కూడా చర్చకు వస్తోంది. ఆమెకు మంచు మనోజ్ పూర్తి మద్దతుగా నిలుస్తారని చెబుతున్నారు. ఇప్పటికే సేవా కార్యక్రమాలు చేస్తూ ఈ దంపతులు ప్రజల మన్నన పొందుతున్నారు. రాజకీయాలు పట్ల ఆసక్తి కూడా ఉన్నట్లుగా ప్రకటనల ద్వారా తెలియజేస్తున్నారు. మంచు మనోజ్ తన పుట్టినరోజు సందర్భంగా తన సతీమణి రాజకీయ రంగ ప్రవేశం మీద తాజాగా కీలక వ్యాఖ్యలే చేశారు. దాంతో ఆమె ఎక్కడి నుంచి పోటీ చేస్తారు, ఏది పార్టీ నుంచి చేస్తారు, ఎంపీగానా లేక ఎమ్మెల్యేగానా ఇవన్నీ చర్చకు దారి తీస్తున్నాయిఇక భూమా కుటుంబానికి తెలుగుదేశం పార్టీతోనూ వైసిపితోనూ ప్రజా రాజ్యంతోనూ సంబంధాలు ఉన్నాయి. భూమా దంపతులు ఈ మూడు పార్టీల నుంచి ప్రజా ప్రతినిదులు అయ్యారు. దాంతో తెలుగుదేశంలో అక్క అఖిలప్రియ రాజకీయంగా స్థిరపడినందున మౌనికా రెడ్డి వేరే ప్రత్యామ్నాయులు చూసుకుంటారా అన్న చర్చ కూడా సాగుతోంది. ప్రజారాజ్యంలో భూమా దంపతులు పనిచేసిన కారణంగా జనసేనలో ఏమైనా అవకాశం సంపాదించి అక్కడ మౌనిక రెడ్డి రాజకీయ రంగ ప్రవేశం మాత్రం కర్నూలు జిల్లా రాజకీయాల్లో కొత్తగా సంచలన కలిగించే అవకాశం ఉంది. అక్క చెల్లెలు ఇద్దరూ సర్దుబాటు రాజకీయంగా ముందుకు సాగుతారా లేక ఎదురు బొదురు నిలిచి పోటీ చేస్తారా, అది కూడా వేరు వేరు పార్టీ నుంచి రాజకీయంగా ముందుకు వస్తారా అన్నది సైతం చూడాల్సి ఉంది. భూమా కుటుంబ వారసత్వం ఎవరిది అన్న ప్రశ్నకు జవాబుగా అఖిల ప్రియా ఉన్నారు.

# మూడు వస్తే..మూడేది ఎవరికి

విజయవాడ, మే21 రాజకీయాల్లో అవకాశాలు రావు, తీసుకోవాలి. ప్రజలు ఎపుడూ తెలివైన వాళ్ళు. వారికి తామే ఆల్టర్నేషన్ అని ఎవరైనా అనుకుంటే అంతకంటే పొరపాటు ఉండదు, ప్రజలు తమదైన చైతన్యంతో తమకు కావాల్సిన ఆల్టర్నేషన్ ని తెచ్చుకుంటారు. గద్దె మీద కూర్చోబెడతారు. దానికి తాజా ఉదాహరణ తమిళనాడు. అక్కడ డీఎంకే ఓడితే అన్నా డీఎంకేనే దిక్కు అనుకున్నారు ఆ పార్టీ నేతలు. కానీ ఫలితాలు వచ్చిన తరువాత సీన్ అర్ధం అయింది మూడవ ప్లేస్ లోకి పడిపోయింది. అంటే జనాల ఆలోచనలు ఎంత వేగంగా మారుతాయన్నది అర్ధం చేసుకోవాలిన అవసరం ఉంది. ఇదే కాదు దేశాన్ని మూడు నాలుగు దశాబ్దాలకు పైగా ఏకచత్రాధిపత్యంగా ఏలిన కాంగ్రెస్ పార్టీ కూడా చివరికి విపక్షంలోకి రావాల్సి వచ్చింది. ఏపీ లో చూస్తే ప్రస్తుతానికి రాజకీయ వాతావరణం కూటమికి వైసీపీయే ప్రత్యర్ధిగా ఉంది. అదే వైసీపీలో ధీమాను కూడా పెంచుతోంది. కూటమి తప్పులు చేస్తే అధికారం తమకే దక్కుతుందని మెచ్చి వరమాలను తమ మెడలో వేస్తారని వైసీపీ నేతలు భావిస్తున్నారు. యాంటీ ఇంకెంబెన్సీ మీదనే ఎక్కువగా ఆశలు పెట్టుకున్నారు. అందుకే వచ్చే ఎన్నికల్లో మేమే అని చెబుతున్నారు. మరో విషయం ఏమిటి అంటే ఒక పార్టీకి ఒకేసారి అధికారం ఇవ్వడం ఏపీ ప్రజలు చేస్తారు కాబట్టి ఆ ట్రాక్ రికార్డు చూసినా తమకే చాన్స్ అని కూడా వారు విశ్వాసంగా ఉన్నారు.అయితే ఏపీలో అసెంబ్లీ ఎన్నికలకు ఇంకా మూడేళ్ళ సమయం ఉంది. రాజకీయంగా చూస్తే అది చాలా ఎక్కువ సమయమే. ఎందుకంటే క్షణాలలో అంతా మారే సీన్ పొలిటికల్ గా ఉంటుంది. అలా చూసినపుడు ఈ మూడేళ్ళలో కొత్త పార్టీ వచ్చినా లేక థర్డ్ ఫోర్స్ ఏదైనా ఎమర్జ్ అయినా ఎవరికి ఎక్కువ నష్టం అన్న చర్చ వస్తోంది. సాధారణంగా మూడవ పార్టీ వస్తే కనుక అది ఖాయంగా ప్రతిపక్ష పార్టీకే చేటు చేస్తుంది. దానికి మళ్ళీ అన్నా డీఎంకేని ఉదహరించాల్సి ఉంటుంది. అందువల్ల ఏపీలో కూడా వైసీపీకే దెబ్బ పడుతుందని అనే వారూ ఉన్నారు. ఏపీలో రెండేళ్ళ కూటమి ప్రభుత్వం పాలనలో అసంతృప్తి ఉంది. అయితే అది ఏ మేరకు అన్నది తెలియడం లేదు కానీ అధికారంలో ఉన్న పార్టీకి సహజం. కానీ ఆ అసంతృప్తి వైసీపీ వైపు మళ్ళడం లేదు.

అంటే వైసీపీకి 2024 లో వచ్చిన 40 శాతం ఓట్లు అలా నికార్సుగా నిలిచి ఉన్నాయో లేవో తెలియడం లేదు కానీ కొత్త ఓట్లు అయితే జత చేరడం లేదు అన్న విశ్లేషణలు ఉన్నాయి. మరో వైపు చూస్తే ఏపీలో వైసీపీని వీడిన వారు ఉన్నారు, కూటమిలో చోటు లేని వారు ఉన్నారు. ఇంకా అన్ని పార్టీల తీరు చూసి కొత్తదనం కోసం ఆలోచిస్తున్న వారు ఉన్నారు. వీరందరి కోసం ఏదైనా పార్టీ వచ్చినా లేక ఫోర్స్ గా అందరూ కలిసి ప్రయత్నం చేసినా అపుడు ఏమిటి జరుగుతుంది అన్నది ఒక కీలకమైన చర్చ. అలాంటి సందర్భాలలో కచ్చితంగా వైసీపీకి ఇబ్బంది అవుతుందని అంటున్నారు. వైసీపీ అయితే రెండేళ్ళ కాలంలో జనంలోకి పెద్దగా వచ్చింది లేదు. ఇక అసెంబ్లీ ముఖం ఎమ్మెల్యేలు చూసింది అంతకంటే లేదు. అధినేత జగన్ కూడా జనంలోకి వచ్చే ప్రయత్నం చేయడం లేదు. దాంతో తమ గొంతుకని విపక్షం వినిపించలేకపోతోంది అన్న భావన అయితే మెల్లగా జనంలోకి వెళ్తోంది. సరిగ్గా ఈ సమయంలో సర్దుకుని వైసీపీ దూకుడుగా ముందుకు సాగకపోతే మాత్రం మూడవ పార్టీ అయినా లేదా శక్తి అయినా వస్తే మాత్రం ఆ పార్టీ విజయావకాశాలనే దెబ్బ తీస్తాయన్న విశ్లేషణలు ఉన్నాయి. చూడాలి మరి ఏపీ రాజకీయాల్లో ఏ మార్పులు వస్తాయో.

## కోస్తాజిల్లాల్లే వైసీపీ టార్గెట్



విశాఖపట్టణం, మే 21 ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో కాపు సామాజిక వర్గం మరోసారి ప్రధాన చర్చగా మారుతోంది. ముఖ్యంగా జనసేన పార్టీ ఏర్పాటైన తర్వాత కాపు వర్గంలో రాజకీయంగా కొత్త మార్పులు కనిపించాయి. పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ పై ఉన్న అభిమానంతో పాటు తమ సమస్యలను ప్రస్తావించే వేదికగా జనసేనను భావించే వారు ఎక్కువగా కనిపిస్తున్నారు. ఈ కారణంగా గత కొన్నేళ్లుగా కాపు వర్గం పెద్ద ఎత్తున జనసేనకు మద్దతుగా నిలుస్తోందనే అభిప్రాయం రాజకీయ వర్గాల్లో ఉంది.ఈ పరిస్థితి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కి రాజకీయంగా సవాలుగా మారిందనే చర్చ కొనసాగుతోంది. కాపు వర్గం ఒకే దిశలో నిలిస్తే భవిష్యత్ ఎన్నికల్లో ప్రభావం చూపే అవకాశం ఉందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఆ వర్గాన్ని రాజకీయంగా తటస్థంగా మార్చేందుకు వైసీపీ వ్యూహాలు సిద్ధం చేస్తోందనే ప్రచారం జరుగుతోంది.ఇటీవల వరకు కూటమి రాజకీయాలపై వైసీపీ నేతలు తీవ్ర విమర్శలు చేశారు. తెలుగుదేశం పార్టీ, జనసేన, బీజేపీ మధ్య విభేదాలు వస్తాయని సోషల్ మీడియా వేదికలతో పాటు బహిరంగ సభల్లో కూడా వ్యాఖ్యలు వినిపించాయి. అయితే పవన్ కళ్యాణ్ మాత్రం కూటమి కొనసాగుతుందని, వ్యక్తులు మారినా లక్ష్యం మారదని స్పష్టం చేశారు. దీంతో కూటమిలో చీలికలు సృష్టించే ప్రయత్నాలు ఫలించలేదనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.ఈ పరిస్థితుల్లో ఇప్పుడు కాపు వర్గాన్ని మళ్లీ ఉద్యమాల దిశగా తీసుకెళ్లే ప్రయత్నాలు జరుగుతున్నాయనే వార్తలు వినిపిస్తున్నాయి. ముఖ్యంగా కాపు రిజర్వేషన్లు, సామాజిక హక్కులు, రాజకీయ ప్రాధాన్యత వంటి అంశాలను మళ్లీ ప్రస్తావనలోకి తీసుకురావాలనే ఆలోచన కొంతమంది నేతల్లో ఉందని చెబుతున్నారు. 2014 నుంచి 2019 మధ్య కాలంలో కాపు ఉద్యమం రాష్ట్ర రాజకీయాల్లో పెద్ద చర్చగా నిలిచింది. ఆ సమయంలో రిజర్వేషన్ల కోసం ఆందోళనలు కూడా జరిగాయి.అయితే తర్వాత పరిస్థితులు మారిపోయాయి. వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత కాపు ఉద్యమం నెమ్మదించింది. ప్రస్తుతం పవన్ కళ్యాణ్ తమ తరపున పోరాడతారనే నమ్మకం కాపు వర్గంలో ఉందని రాజకీయ పరిశీలకులు అంటున్నారు. ఇదే అంశం ఇప్పుడు వైసీపీకి ఇబ్బందిగా మారిందనే ప్రచారం కూడా జరుగుతోంది.దీంతో కాపు వర్గంలో మళ్లీ భిన్న అభిప్రాయాలు వచ్చేలా చేయాలని కొందరు ప్రయత్నిస్తున్నారనే చర్చ రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకుంది. క్షేత్రస్థాయిలో కొన్ని వర్గాలతో చర్చలు జరుగుతున్నాయనే వార్తలు వినిపిస్తున్నాయి. ప్రస్తుత కూటమి ప్రభుత్వంపై అసంతృప్తి పెంచేలా ఉద్యమాలను ప్రోత్సహించే వ్యూహం అమలు చేసే అవకాశం ఉందని రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి.అయితే ఈ ప్రచారాలపై అధికారికంగా ఎలాంటి స్పష్టత లేదు. కానీ కాపు వర్గం రాజకీయంగా ఎటు వైపు నిలుస్తుందన్నది భవిష్యత్ ఎన్నికల్లో కీలక అంశంగా మారే అవకాశం ఉందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ప్రస్తుతం రాష్ట్ర రాజకీయాల్లో కాపు ఓటు బ్యాంక్ చుట్టూనే అనేక వ్యూహాలు తిరుగుతున్నాయనే చర్చ కొనసాగుతోంది.

## కార్యకర్తలతోనే జగన్ ఫేస్ టూ ఫేస్

విజయవాడ, మే 21 వైసీపీ అధినేత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ఎందుకు ఓటమి పాలు అయ్యామో గురించించారు. పార్టీని సొంతం అనుకుని తమ ప్రాణాలకు సైతం లెక్క చేయకుండా 2019 ఎన్నికల్లో పనిచేసిన కార్యకర్తలు 2024 నాటికి పూర్తిగా గాలికి వదిలేశారు అన్నది బాగా ప్రచారంలో ఉంది. అందులో నిజం ఉందని వైసీపీ హైకమాండ్ కూడా భావిస్తోంది. అందుకే జగన్ కార్యకర్తలకు వైసీపీ 2.0 ప్రభుత్వంలో అత్యధిక ప్రాధాన్యత ఇస్తానని ఇప్పటిదాకా చెబుతూ వస్తున్నారు. ఇపుడు ఆయన నేరుగా ప్రతీ నియోజకవర్గంలోని కార్యకర్తలతో నేరుగా భేటీ వేస్తారు అని ప్రచారం సాగుతోంది. అది ఎపుడూ ఏమిటి అన్నది తెలియదు కానీ కార్యకర్తలతో అధినేత ముఖా ముఖీ సమావేశం అవుతారు అని అంటున్నారు. వైసీపీ ప్రతీ అసెంబ్లీ నియోజకవర్గంలో ఇంచార్జిలను నియమించింది. అక్కడ నుంచి మునిసిపాలిటీలు, మండలాలు, గ్రామాలు వార్డులు ఇలా బూత్ లెవెల్ దాకా కమిటీలు ఏర్పాటు చేయాలని పార్టీ ఆదేశించింది. ప్రస్తుతం ఆ ప్రక్రియ అయితే జోరుగా సాగుతోంది అని అంటున్నారు. ఇది పూర్తి కాగానే ప్రతీ కార్యకర్తకు పార్టీ తరఫున ఐడెంటిటీ కార్డు ఇస్తారని అంటున్నారు. ఆ విధంగా కార్యకర్తలు ఈ ఐడెంటిటీ కార్డుల ద్వారా నేరుగా జగన్ తో మమేకం అయ్యేలా పార్టీ నిర్మాణం చేపడుతున్నామని నేతలు చెబుతున్నారు

## అనంతలో తమ్ముళ్ల మధ్య లుకలుకలు

అనంతపురం, మే21 ఉమ్మడి అనంతపురం జిల్లాలో తెలుగుదేశం పార్టీ అంతర్గత రాజకీయాలు రోజురోజుకు చర్చనీయాంశంగా మారుతున్నాయి. పార్టీ అధిష్టానం నాయకులంతా కలిసి పనిచేయాలని సూచిస్తున్నప్పటికీ, స్థానిక స్థాయిలో మాత్రం వర్గపోరు తగ్గే పరిస్థితి కనిపించడం లేదు. ముఖ్యంగా నామినేటెడ్ పదవుల నియామకాల తర్వాత కొన్ని నియోజకవర్గాల్లో నేతల మధ్య విభేదాలు మరింత స్పష్టంగా బయటపడుతున్నాయని రాజకీయ వర్గాలు చర్చించుకుంటున్నాయి.అనంతపురం అర్బన్ నియోజకవర్గంలో ఈ విభేదాలు ఇప్పుడు బహిరంగ చర్చకు దారితీశాయి. మార్కెట్ యార్డ్ కమిటీ చైర్‌పర్సన్‌గా పల్లవి బాధ్యతలు చేపట్టిన తర్వాత స్థానిక రాజకీయాల్లో కొత్త సమీకరణాలు కనిపిస్తున్నాయి. మొదట్లో ఆమె సిట్టింగ్ ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్ కు సన్నిహితంగా వ్యవహరించారని, ఆ కారణంగానే ఆమెకు పదవి లభించిందనే అభిప్రాయం పార్టీ వర్గాల్లో వినిపించింది.అయితే తరువాత పరిస్థితులు మారిపోయాయి. కొన్ని వ్యవహారాల్లో ఎమ్మెల్యేకు, చైర్‌పర్సన్‌కు మధ్య అభిప్రాయ భేదాలు వచ్చినట్టు ప్రచారం సాగుతోంది. ఇదే సమయంలో మాజీ ఎమ్మెల్యే వైకుంఠం ప్రభాకర్ చౌదరి తో పల్లవి దగ్గరయ్యారనే చర్చ రాజకీయ వర్గాల్లో ఊపందుకుంది. దీంతో స్థానికంగా రెండు వర్గాల మధ్య పోటీ వాతావరణం మరింత పెరిగిందని అంటున్నారు.ఈ పరిణామాలను గమనించిన ఎమ్మెల్యే వర్గం మార్కెట్ యార్డ్ కమిటీలోని ఇతర సభ్యులను తమవైపు తిప్పుకునే ప్రయత్నాలు చేస్తున్నట్టు సమాచారం. కమిటీ కార్యకలాపాలు కూడా రెండు వర్గాల ప్రభావంతో సాగుతున్నాయని చెబుతున్నారు. సభ్యులు, చైర్‌పర్సన్ మధ్య సమన్వయం లేకపోవడం వల్ల సమావేశాలు, కార్యక్రమాలు కూడా సక్రమంగా జరగడం లేదనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఒకరితో ఒకరు మాట్లాడుకోవడానికే ఇష్టపడని పరిస్థితి ఏర్పడిందని స్థానిక నేతలు అంటున్నారు.మరోవైపు మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్ చౌదరి వచ్చే ఎన్నికల్లో తిరిగి పోటీ చేయాలనే ఆలోచనలో ఉన్నారనే ప్రచారం కూడా జోరుగా సాగుతోంది. అధికారికంగా ఆయన ఎలాంటి ప్రకటన చేయకపోయినా, తన అనుచరులతో సమావేశాలు నిర్వహించడం, స్థానికంగా అసంతృప్తిగా ఉన్న నేతలను దగ్గర చేసుకోవడం వంటి పరిణామాలు రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకున్నాయి. గత ఎన్నికల్లో టికెట్ ఆశించిన ఆయనకు అవకాశం రాకపోవడం, తర్వాత నామినేటెడ్ పదవి కూడా దక్కకపోవడం ఆయన వర్గంలో అసంతృప్తిని పెంచిందని భావిస్తున్నారు.ఈ పరిస్థితులు ఎమ్మెల్యే వర్గానికి అసహనాన్ని కలిగిస్తున్నాయని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. ఇరువర్గాల మధ్య విభేదాలు రోజు రోజుకూ తీవ్ర రూపం దాలుస్తుండటంతో పార్టీ కార్యకర్తలు కూడా అయోమయంలో పడుతున్నారని అంటున్నారు. సీనియర్ నేతలు ఇప్పటివరకు జోక్యం చేసుకోకపోవడం పరిస్థితిని మరింత క్లిష్టంగా మార్చిందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయప డుతున్నారు.ఈ అంతర్గత విభేదాలు భవిష్యత్తులో పార్టీపై ప్రభావం చూపే అవకాశముందని స్థానికంగా చర్చ జరుగుతోంది. పార్టీ అధిష్టానం సమయానికి స్పందించి నాయకుల మధ్య సమన్వయం తీసుకురా కపోతే ఎన్నికల సమయానికి సమస్య మరింత పెద్దదయ్యే అవకాశముందని పరిశీలకులు భావిస్తున్నారు

## కాకినాడ నుంచే వర్మ రాజకీయం

కాకినాడ, మే 21 పిఠాపురం రాజకీయాల్లో మరోసారి ఆసక్తికర పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. టీడీపీ నేత పిఠాపురం వర్మ అలియాస్ ఎస్వీఎస్ఎన్ వర్మపేరు ఇప్పుడు మళ్లీ చర్చనీయాంశంగా మారింది. 2024 ఎన్నికల సమయంలో ఆయనకు ఎమ్మెల్యే టికెట్ దక్కకపోవడం అప్పట్లో పెద్ద రాజకీయ చర్చకు దారితీసింది. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ పిఠాపురం నుంచి పోటీ చేయాలని నిర్ణయించడంతో వర్మకు టికెట్ అవకాశాలు ముగిశాయి.అప్పుడు పార్టీ పెద్దలు ఎమ్మెల్సీ పదవి ఇస్తామని హామీ ఇచ్చారని వర్మ అనుచరులు భావించారు. అయితే ఆ హామీ అమలు కాలేదని వారు ఇప్పుడు బహిరంగంగానే అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఇదే సమయంలో వర్మకు ఉన్న నియోజకవర్గ ఇంచార్జి బాధ్యతలు కూడా తొలగించడంతో



ఆయన వర్గం మరింత నిరాశకు గురైంది. ఆ పరిణామాల తర్వాత వర్మ కాకినాడ కు వెళ్లి అక్కడే ఉంటున్నారు. అయితే రాజకీయాలకు పూర్తిగా దూరంగా ఉంటారని అనుకున్న సమయంలో కొత్త పరిణామాలు కనిపిస్తున్నాయి. పిఠాపురం ప్రాంతానికి చెందిన టీడీపీ నేతలు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో కాకినాడలోని వర్మ నివాసానికి వెళ్లడం ఇప్పుడు రాజకీయంగా చర్చనీయాంశమైంది. గ్రామ స్థాయి నాయకుల నుంచి కీలక నేతల వరకు చాలామంది ఆయనను కలిసి మద్దతు ప్రకటిస్తున్నారని సమాచారం.పిఠాపురం పరిధిలోని పలు గ్రామాల నుంచి వచ్చిన నాయకులు వర్మకు ధైర్యం చెబుతూ ఆయన ఇంకా తమ నాయకుడేనని చెబుతున్నారని రాజకీయ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. కొందరు నేతలు నియోజకవర్గంలో జరుగుతున్న పరిస్థితులను కూడా ఆయనకు వివరిస్తున్నారని అంటున్నారు. దీంతో వర్మ పరోక్షంగా అయినా పిఠాపురం రాజకీయాలపై దృష్టి కొనసాగిస్తున్నారనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.ఇదే అంశం ఇప్పుడు జనసేన వర్గాల్లో అసహనానికి కారణమైందని సమాచారం. ఇంచార్జి బాధ్యతలు లేని పరిస్థితిలో కూడా వర్మ నియోజకవర్గ రాజకీయాల్లో చురుకుగా వ్యవహరించడం సరైన విధానం కాదని కొందరు జనసేన నాయకులు అభిప్రాయపడుతున్నట్లు తెలుస్తోంది. కూటమి ధర్మానికి ఇది విరుద్ధమని కూడా వారు వ్యాఖ్యానిస్తున్నారట.అయితే తనను కలవడానికి వచ్చే నాయకులను తాను ఆపలేనని వర్మ చెబుతున్నట్లు సమాచారం. తమ పార్టీ కార్యకర్తలు అభిమానంతో వస్తుంటే వారిని నిరాకరించడం ఎలా సాధ్యమవుతుందని ఆయన సన్నిహితుల వద్ద వ్యాఖ్యానించినట్లు ప్రచారం సాగుతోంది. పార్టీ క్యాడర్ తనతోనే ఉందని ఆయన వర్గం కూడా ధీమా వ్యక్తం చేస్తోంది.ఇప్పటికే కాకినాడలో వర్మను కలిసేందుకు వస్తున్న నాయకుల సంఖ్య పెరగడం రాజకీయంగా ప్రాధాన్యం సంతరించుకుంది. ఈ పరిణామాలపై టీడీపీ అధిష్టానం ఎలా స్పందిస్తుందన్నది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది. మరోవైపు జనసేన వర్గాలు మాత్రం ఈ వ్యవహారంపై అసంతృప్తితో ఉన్నాయని రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది.

# రాత్రిపూట స్వెటర్ వేసుకొని పడుకుంటున్నారా?



శీతాకాలం కావడంతో రాత్రివేళ వెచ్చగా ఉండేందుకు అందరూ స్వెటర్లు ధరించి నిద్రపోతుండటంతోపాటు మరికొందరు కాళ్లకు సాక్సులు వేసుకుంటుంటారు. చలి నుంచి రక్షించుకోవడానికి, వెచ్చదనం నుంచి తప్పించుకొని హాయిగా నిద్రపోవడానికి అందరూ ఇలాగే చేస్తుంటారు. అయితే ఈ పద్ధతి అనారోగ్యానికి దారితీస్తుందని, ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయని నిపుణులు హెచ్చరిస్తున్నారు. నిద్రలేమి తీవ్రమవుతుంది రాత్రివేళ స్వెటర్ వేసుకొని పడుకుంటే శరీరం అధికంగా వేడెక్కుతుంది. దీని వల్ల నిద్రలో ఇబ్బందులు, చెమటలు పట్టడం, చర్మ సమస్యలు వచ్చే అవకాశం ఉంది. అలాగే రక్త ప్రసరణ సమస్యలు కూడా వస్తాయి. బిగుతుగా ఉన్న స్వెటర్ వల్ల రక్త ప్రసరణ సరిగా జరగక, చేతులు, కాళ్ళలో తిమ్మిరి వచ్చే అవకాశం ఉంది. శ్వాస తీసుకోవడంలో ఇబ్బందులు తలెత్తుతాయి. ఊపిరితిత్తులకు తగినంత గాలి అందక, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది కలుగుతుంది. స్వెటర్ వల్ల చర్మం ఊపిరి పీల్చుకోవడం కష్టమవడంతోపాటు దురద, దద్దుర్లు వచ్చే అవకాశం ఉంది. అధిక ఉష్ణోగ్రత, శ్వాస తీసుకోవడంలో ఇబ్బందులు వల్ల నిద్రలో గడబిడ, నిద్రలేమి తలెత్తే అవకాశం ఉంది. కొన్ని అధ్యయనాల ప్రకారం, రాత్రిపూట స్వెటర్ వేసుకుని పడుకోవడం వల్ల గుండె ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం పడే అవకాశం ఉందని తేలింది "క్యాన్సర్లను మట్టుపెట్టే ఈ పండు రోజుకు ఒకటి తినండి.. అస్సలు ప్రయోజనాలు తెలిస్తే!" శారీరక సమస్యలు తలెత్తుతాయి చలికాలంలో వెచ్చగా ఉండాలనే కోరిక అందరికీ ఉంటుంది. కానీ, రాత్రిపూట స్వెటర్ వేసుకుని పడుకోవడం వల్ల కలిగే నష్టాలను గమనించాలి. నిద్రవేళలో తేలికపాటి దుస్తులు ధరించడం మంచిది. చలి ఎక్కువగా ఉంటే, దుప్పటిని బాగా కప్పుకోవాలి. మార్కెట్ లో తేలికగా ఉండి, వెచ్చదనాన్ని కలిగించే దుప్పట్లు అందుబాటులోకి వచ్చాయి. వీటినైనా వాడొచ్చని సూచిస్తున్నారు. మనం రాత్రిపూట నిద్రపోయే సమయంలో శరీరం ఒక ప్రత్యేక పద్ధతిలో పనిచేస్తుంటుంది. వెచ్చిన బట్టలు ధరించి నిద్రపోవడంవల్ల ఈ పద్ధతి దెబ్బతిని శారీరక సమస్యలు తలెత్తుతాయి. నిద్ర నాణ్యతను, రక్త ప్రసరణను, చర్మాన్ని తీవ్రంగా ప్రభావితం చేస్తాయని నిపుణులు చెబుతున్నారు. స్వెటర్ ధరించి నిద్రపోయే అలవాటుంటే వెంటనే మానుకోవాలని సూచిస్తున్నారు.

# క్యాన్సర్లను మట్టుపెట్టే ఈ పండు రోజుకు ఒకటి తినండి.. అస్సలు ప్రయోజనాలు తెలిస్తే!





కివి పండ్లు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. ఇవి పోషకాల గని. వీటిలో విటమిన్ సి, విటమిన్ కె, విటమిన్ ఇ, ఫోలేట్, పొటాషియం, ఫైబర్ మరియు యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉన్నాయి.. కివి పండ్లను తినడం వల్ల రోగనిరోధక శక్తి పెరుగుతుంది, చర్మం ఆరోగ్యంగా ఉంటుంది, గుండె జబ్బుల ప్రమాదం తగ్గుతుంది మరియు బరువు తగ్గడానికి కూడా సహాయపడుతుంది. 1. రోగనిరోధక శక్తిని పెంచుతుంది: కివి పండ్లలో విటమిన్ సి అత్యధికంగా ఉంటుంది. ఒక కివి పండులో రోజువారీ సిఫార్సు చేసిన విటమిన్ సి మోతాదు దాదాపుగా ఉంటుంది. విటమిన్ సి రోగనిరోధక వ్యవస్థను బలోపేతం చేయడానికి, ఇన్ఫెక్షన్లతో పోరాడటానికి , శరీరంలోని కణాలను నష్టం నుండి రక్షించడానికి సహాయపడుతుంది. "ఒక టూత్ బ్రష్ ఎన్నిరోజులు వాడాలో తెలుసా?" 2. జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది : కివి పండ్లలో ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. ఇది మలబద్ధకాన్ని నివారించడానికి , జీర్ణక్రియను మెరుగుపరచడానికి సహాయపడుతుంది. కివిలో యాక్టినిడిన్ అనే ఎంజైమ్ కూడా ఉంటుంది, ఇది ప్రోటీన్లను విచ్ఛిన్నం చేయడానికి , జీర్ణక్రియను సులభతరం చేయడానికి సహాయపడుతుంది.వైరస్ మీకు రాకుండా ఉండాలంటే ఇలా చేయండి" 3. గుండె ఆరోగ్యాన్ని కాపాడుతుంది : కివి పండ్లలో పొటాషియం ఉంటుంది, ఇది రక్తపోటును నియంత్రించడానికి సహాయపడుతుంది. అధిక రక్తపోటు గుండె జబ్బులకు ఒక ముఖ్యమైన ప్రమాద కారకం. కివి పండ్లలోని ఫైబర్ , యాంటీఆక్సిడెంట్లు కూడా గుండె ఆరోగ్యానికి మేలు చేస్తాయి. 4. చర్మ ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది : "చికెన్ పాయ, మటన్ పాయ తింటున్నారా?.. ఇది తెలుసుకోండి!" కివి పండ్లలో విటమిన్ సి , యాంటీఆక్సిడెంట్లు చర్మ ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో సహాయపడతాయి. విటమిన్ సి కొల్లాజెన్ ఉత్పత్తికి అవసరం, ఇది చర్మాన్ని యవ్వనంగా , ఆరోగ్యంగా ఉంచడానికి సహాయపడుతుంది. యాంటీఆక్సిడెంట్లు చర్మాన్ని ఫ్రీ రాడికల్స్ నుండి రక్షిస్తాయి, ఇవి వృద్ధాప్యానికి , చర్మ నష్టానికి కారణమవుతాయి. 5. కంటి ఆరోగ్యాన్ని కాపాడుతుంది : కివి పండ్లలో లుటీన్ , జియాక్సంతిన్ వంటి యాంటీఆక్సిడెంట్లు ఉంటాయి, ఇవి కంటి ఆరోగ్యానికి ముఖ్యమైనవి. ఇవి వయస్సు-సంబంధిత మచ్చల క్షీణత (ంఓఆ) , కంటిశుక్లం వంటి కంటి సమస్యల ప్రమాదాన్ని తగ్గించడంలో సహాయపడతాయి. 6. నిద్రను మెరుగుపరుస్తుంది : కివి పండ్లలో సెరోటోనిన్ ఉంటుంది, ఇది నిద్రను ప్రోత్సహించడానికి సహాయపడే న్యూరోట్రాన్స్మిటర్. కొన్ని అధ్యయనాల ప్రకారం, కివి పండ్లు తినడం వల్ల నిద్ర నాణ్యత , నిద్ర వ్యవధి మెరుగుపడుతుంది. 7. ఆస్తమా లక్షణాలను తగ్గిస్తుంది: కివి పండ్లలో విటమిన్ సి , యాంటీఆక్సిడెంట్లు ఆస్తమా లక్షణాలను తగ్గించడంలో సహాయపడతాయి. కొన్ని అధ్యయనాల ప్రకారం, కివి పండ్లు తినడం వల్ల శ్వాసకోశ సమస్యలు , దగ్గు తగ్గుతాయి. 8. క్యాన్సర్ ప్రమాదాన్ని తగ్గిస్తుంది : కివి పండ్లలో యాంటీఆక్సిడెంట్లు , ఇతర ఫైటోకెమికల్స్ ఉంటాయి, ఇవి క్యాన్సర్ కణాల పెరుగుదలను నిరోధించడంలో సహాయపడతాయి. కొన్ని అధ్యయనాల ప్రకారం, కివి పండ్లు తినడం వల్ల కొన్ని రకాల క్యాన్సర్ల ప్రమాదం తగ్గుతుంది. 9. బరువు నిర్వహణకు సహాయపడుతుంది: కివి పండ్లలో కేలరీలు తక్కువగా మరియు ఫైబర్ ఎక్కువగా ఉంటుంది. ఇది బరువు తగ్గడానికి లేదా బరువును నిర్వహించడానికి ప్రయత్నిస్తున్న వ్యక్తులకు మంచి ఆహారం. ఫైబర్ మిమ్మల్ని ఎక్కువసేపు నిండుగా ఉంచుతుంది, ఇది అతిగా తినడాన్ని నిరోధించడంలో సహాయపడుతుంది. 10. రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రిస్తుంది : కివి పండ్లలో గ్లైసెమిక్ ఇండెక్స్ తక్కువగా ఉంటుంది, అంటే అవి రక్తంలో చక్కెర స్థాయిలను త్వరగా పెంచవు. ఇది మధుమేహం ఉన్న వ్యక్తులకు లేదా రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించాలనుకునే వారికి మంచి ఆహారం. కివి పండ్లను ఎలా తినాలి? కివి పండ్లు పోషకాలతో నిండిన ఒక అద్భుతమైన పండు. వీటిని మీ ఆహారంలో చేర్చుకోవడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు పొందవచ్చు.కివి పండ్లను తొక్కతో సహా తినవచ్చు. తొక్కలో కూడా ఫైబర్, పోషకాలు ఉంటాయి. మీరు కివి పండును సగానికి కోసి చెంచాతో తినవచ్చు లేదా ముక్కలుగా కట్ చేసి సలాడ్లలో లేదా స్మూతీలలో ఉపయోగించవచ్చు. రోజుకు 1-2 కివి పండ్లు తినడం ఆరోగ్యానికి మంచిది.

# శొంఠి ఆరోగ్య అద్భుతాలు తెలిస్తే అస్సలు వదిలిపెట్టరు!

ఆరోగ్యంగా ఉండాలని భావించే వారు మన ఆరోగ్యానికి దోహదం చేస్తే ఎన్నో పదార్థాలు మన కళ్ళముందే ఉన్నాయి అనే విషయం గమనించాలి. అటువంటి ఆరోగ్యాన్ని ఇచ్చే పదార్థాలలో శొంఠి ఒకటి. శొంఠి పొడి మన ఆరోగ్యానికి ఎంతగానో దోహదం చేస్తుంది. దీనిలో ఉండే ఔషధ గుణాలు మనల్ని అనేక రోగాల నుంచి కాపాడతాయి. ఇక అటువంటి అనేక ప్రయోజనాలను చేకూర్చే శొంఠి పొడి గురించి ప్రస్తుతం మనం తెలుసుకుందాం. శొంఠి తో ఫుల్ ఆరోగ్య ప్రయోజనాలు శొంఠి ఆయుర్వేదం మనకు ప్రసాదించిన అత్యంత పురాతనమైన మసాలా దినుసు పచ్చి అల్లాన్ని ఎండబెడితే తయారయ్యేదే శొంఠి. ఇక ఈ శొంఠి పొడి చేసుకుంటే దానిని ప్రతిరోజు మనం క్రమ పద్ధతిలో ఆహారంలో భాగంగా చేసుకుంటే అది మన శరీరానికి ఊహించని మేలు కలిగిస్తుంది. ముఖ్యంగా శొంఠి మన బరుగును తగ్గించడానికి ఎంతగానో దోహదం చేస్తుంది. "మూత్రంలో అతి నురగ... కారణాలివే, నిర్లక్ష్యం చేస్తే తీవ్రనష్టం!" బరువును తగ్గించటం మాత్రమే కాదు ఇమ్యూనిటీ బూస్టర్ గా శొంఠి పొడిలో జీర్ణక్రియను మెరుగుపరిచే లక్షణాలు ఉండటం వల్ల అది మన జీవక్రియ రేటును పెంచి కొవ్వును కరిగించడానికి సహాయం చేస్తుంది. శరీరంలో చెడు కొలెస్ట్రాల్ ను తగ్గించడంలో, బరువును తగ్గించడంలో శొంఠి గణనీయమైన పాత్రను పోషిస్తుంది. శొంఠి పొడిలో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు, యాంటీ ఇన్ఫ్లమేటరీ గుణాలు ఇమ్యూనిటీ పెంచడంతో పాటుగా నొప్పులు, వాపులు నుండి ఉపశమనం కలిగిస్తాయి. రక్తంలో కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించే శొంఠి శొంఠి అనేక ఇన్ఫెక్షన్లు, వైరస్ల దాడి నుంచి మన శరీరాన్ని కాపాడుతుంది. మన వ్యాధి నిరోధక శక్తిని పెంచుతుంది. అజీర్ణం, గ్యాస్, ఉబ్బరం వంటి



సమస్యలను శొంఠి తగ్గిస్తుంది. జీర్ణవ్యవస్థకు మేలు చేస్తుంది. రక్తంలో కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించి గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. మైగ్రేన్ వంటి నొప్పుల తీవ్రతను కూడా శొంఠి తగ్గిస్తుంది. శొంఠి చేస్తుంది మీ శరీరంలో అద్భుతం గోరువెచ్చని నీటిలో ఒక చెంచా శొంఠి పొడి కలుపుకుని తాగడం వల్ల మన జీవ క్రియ మెరుగుపడుతుంది. ఇది చర్మ ఆరోగ్యాన్ని కూడా కాపాడుతుంది. మన చర్మాన్ని మరమ్మత్తు చేయడంలోనూ రక్షించడంలోనూ ఉపయోగపడుతుంది. ఇన్ని విశేషమైన గొప్ప గుణాలు ఉన్న శొంఠి ప్రతి ఒకరి ఇంట్లో ఖచ్చితంగా ఉండవలసిన దివ్య ఔషధం. ప్రతీ రోజూ క్రమం తప్పకుండా తీసుకుంటే ఇది మన శరీరంలో అద్భుతమైన మార్పులకు కారణం అవుతుంది.


# స్మార్ట్ ఫోన్ల లోకంలో మైమరచిపోతున్నారా? మతిమరుపు వస్తుంది జాగ్రత్త!



ప్రస్తుత కాలంలో స్మార్ట్ ఫోన్ మన జీవితంలో అంతర్భాగం అయిపోయింది. స్మార్ట్ ఫోన్ లేకపోతే నిమిషం కూడా గడవని పరిస్థితి ఉంది. ఒక గంట సేపు ఫోన్ చేతిలో లేకపోతే విలవిలలాడుతున్న పరిస్థితి కనిపిస్తుంది. చిన్నా పెద్ద తేడా లేకుండా ప్రతి ఒక్కరు తమకు తెలియకుండానే ఫోన్ కు అడిక్ట్ అవుతున్నారు. స్మార్ట్ ఫోన్ వినియోగంతో కొత్త సమస్య ఒక్క క్షణం ఫోన్ లేని లైఫ్ ను ఊహించుకోలేకపోతున్నారు. ఇక భోజనం చేస్తూ కూడా ఫోన్లలో చూసేవారు లేకపోలేదు. అర్ధరాత్రి దాకా మొబైల్ ఫోన్లలో తల పెడుతున్న వారు కూడా చాలా మందే ఉన్నారు. అయితే స్మార్ట్ ఫోన్లు అధికంగా ఉపయోగించడం వల్ల అనేక అనారోగ్య సమస్యలు వస్తాయని ముఖ్యంగా స్మార్ట్ ఫోన్ వినియోగంతో మరో కొత్త సమస్యను కూడా ఎదుర్కోవాల్సి వస్తుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ంశ్రీబనీ "శరీరంలో ఆల్కహాల్ ఎంత సమయం ఉంటుంది.. మెదడు చేరితే డేంజరేనా?" స్మార్ట్ ఫోన్ వినియోగంపై లేటెస్ట్ షాకింగ్ సర్వే తాజాగా అమెరికాలో జరిపిన సర్వేలో అమెరికన్లు స్మార్ట్ ఫోన్ ను రోజుకు సగటున 344 సార్లు అంటే ప్రతి నాలుగు నిమిషాలకు ఒకసారి చూస్తున్నారని సర్వేలో పేర్కొన్నారు. పదే పదే సెల్ ఫోన్ చెక్ చేయడం వల్ల, నోటిఫికేషన్ రాకున్నా ఊరికే మొబైల్ ఫోన్ తీసి చూస్తూ ఉండడం వల్ల ఆరోగ్యానికి హాని జరుగుతుందని చెబుతున్నారు. మైండ్ ఫోన్ మీద తప్ప మరే ఇతర పని మీద పూర్తి స్థాయిలో లగ్నం కావటం లేదని గుర్తించారు. స్మార్ట్ ఫోన్ వినియోగంతో మెదడు పనితీరుపై ఎఫెక్ట్ ఎప్పుడు స్మార్ట్ ఫోన్ చేతిలో పట్టుకొని చూసే వారికి కొత్త రకం సమస్యలు వస్తున్నట్టుగా కూడా గుర్తించారు. ముఖ్యంగా స్మార్ట్ ఫోన్ వినియోగంతో మెదడులో చురుకుతనం తగ్గిపోతుందని గుర్తించారు. స్మార్ట్ ఫోన్లపై ప్రతి ఒక్క విషయానికి ఆధారపడడం వల్ల వారిలో జ్ఞాపకశక్తి క్షీణిస్తుందని వైద్యనిపుణులు చెబుతున్నారు. దాని కారణంగా ఇబ్బందులు వస్తాయని అంటున్నారు. స్మార్ట్ ఫోన్ వినియోగంపై నిపుణుల సలహా ఇక స్మార్ట్ ఫోన్ వినియోగించాలనుకునేవారు అవసరం మేరకు మాత్రమే ఫోన్ ను వినియోగించాలని గంటలకొద్దీ స్మార్ట్ ఫోన్ ను చూస్తూ మైమరిచిపోతే మతిమరుపు వస్తుందని ఆ తర్వాత అనవసరంగా ఇబ్బందులు పడాల్సి వస్తుందని చెబుతున్నారు. రోజులో ఎంత వీలైతే అంత తక్కువగా మొబైల్ ఫోన్లను వినియోగించడం అలవాటు చేసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. మరి నిపుణులు ఇంతగా చెబుతున్నా స్మార్ట్ ఫోన్ ల విషయంలో జనాల వైఖరి మారడం లేదు అని చెప్పడంలో ఎటువంటి అతిశయోక్తి లేదు.

# కిడ్నీ జబ్బు వచ్చే ముందు సంకేతాలు.. ఈ లక్షణాలను నిర్లక్ష్యం చేస్తే అంతే మరి!

మూత్రపిండాలు మన శరీరంలోని ముఖ్యమైన అవయవాలలో ఒకటి. ఇవి రక్తాన్ని వడపోయడం, వ్యర్థాలను తొలగించడం, శరీరంలో ద్రవాల సమతుల్యతను కాపాడటం, రక్తపోటును నియంత్రించడం వంటి అనేక ముఖ్యమైన విధులను నిర్వహిస్తాయి. మూత్రపిండాలు సరిగా పనిచేయనప్పుడు, శరీరంలో అనేక సమస్యలు తలెత్తుతాయి. దీనినే కిడ్నీ జబ్బు అంటారు. కిడ్నీ జబ్బు యొక్క సంకేతాలు , లక్షణాలను ముందుగానే గుర్తించడం చాలా ముఖ్యం, తద్వారా సకాలంలో చికిత్స అందించవచ్చు. కిడ్నీ జబ్బు యొక్క ప్రారంభ సంకేతాలు: కిడ్నీ జబ్బు యొక్క ప్రారంభ దశలో, ఎటువంటి స్పష్టమైన లక్షణాలు కనిపించకపోవచ్చు. అయితే, కొన్ని సాధారణ సంకేతాలు ఉన్నాయి, వాటిని గమనించడం ముఖ్యం. మూత్రవిసర్జన పరిమాణంలో మార్పులు (ఎక్కువ లేదా తక్కువ మూత్రవిసర్జన), మూత్రం యొక్క రంగులో మార్పులు (ముదురు రంగు, నురుగు లేదా రక్తం), మూత్రవిసర్జన సమయంలో నొప్పి లేదా మంట రావడం వంటి సంకేతాలు కన్పిస్తాయి. కాళ్ళు, చీలమండలు, పాదాలు, ముఖం , చేతుల్లో వాపు వంటి సమస్యలు తలెత్తుతాయి. నియంత్రణలో లేని అధిక రక్తపోటు కిడ్నీ జబ్బుకు ఒక ముఖ్యమైన కారణం , లక్షణాలు కన్పిస్తాయి. ఎటువంటి కారణం లేకుండా నిరంతరం అలసిపోవడం, బలహీనంగా ఉండటం వంటి సంకేతాలు కన్పిస్తాయి. ఆకలి లేకపోవడం, వికారం , వాంతులు. చర్మం పొడిబారడం , దురదగా ఉండటం. కండరాల నొప్పి, తిమ్మిరి వంటి రావడం కూడా కిడ్నీ జబ్బుకు ప్రారంభ సంకేతాలుగా పరిగణిస్తాయి. "మూత్రంలో అతి నురగ... కారణాలివే, నిర్లక్ష్యం చేస్తే తీవ్రనష్టం!' 5 కిడ్నీ జబ్బు మరింత తీవ్రమైన సంకేతాలు: కిడ్నీ జబ్బు ముదిరినప్పుడు శ్వాస తీసుకోవడంలో ఇబ్బందులు ఎదురవుతాయి. ఊపిరి తీసుకోవడంలో ఇబ్బంది , ఛాతీ నొప్పి. నిద్రించడానికి ఇబ్బంది. గందరగోళం, ఏకాగ్రత లేకపోవడం , జ్ఞాపకశక్తి సన్నగిల్లడం వంటి సమస్యలు తలెత్తే అవకాశం ఉంది. గుండె దడ , ఛాతీ నొప్పి వంటి సంకేతాలు కన్పిస్తాయి. ఖీవఇనీఎఎవనిటవట ఈనీతీ జనీబీ "కిడ్నీ సమస్యలు ఉన్నవారు ఈ పప్పు తిన్నారో.. మీ కథ కంచికే?" కిడ్నీ జబ్బుకు గల కారణాలు: కిడ్నీ జబ్బుకు అనేక కారణాలు ఉన్నాయి, వాటిలో మధుమేహం కిడ్నీ జబ్బుకు ఒక ప్రధాన కారణం. అధిక



రక్తపోటు కిడ్నీలను దెబ్బతీస్తుంది. కిడ్నీలోని వడపోత విభాగాల (గ్లోమెరులి) వాపు. కిడ్నీలలో తిత్తులు ఏర్పడే వంశపారంపర్య వ్యాధి. మూత్రపిండాల్లో రాళ్లు లేదా ఇతర అడ్డంకులు మూత్ర ప్రవాహాన్ని నిరోధించవచ్చు. కొన్ని మందులు , విష పదార్థాలు కిడ్నీలను దెబ్బతీస్తాయి. కిడ్నీ జబ్బు నిర్ధారణ: జనీబీ ఓజీఎ ంశ్రీబనీ ఒతినెవ "కళ్ళ క్రింద క్యారీ బ్యాగులా... ఈ సింపుల్ టిప్స్ తో మాయం!" కిడ్నీ జబ్బును నిర్ధారించడానికి, వైద్యులు వివిధ పరీక్షలను నిర్వహిస్తారు, వీటిలో మూత్రంలో ప్రోటీన్, రక్తం , ఇతర అసాధారణ పదార్థాల కోసం పరీక్షిస్తారు. రక్తంలో క్రియేటినిన్ , ఇతర వ్యర్థ పదార్థాల స్థాయిలను తనిఖీ చేయడం.



# స్పోర్ట్స్ న్యూస్

# ఫిఫా ప్రపంచకప్.. భారత్‌లో నో లైవ్! ఎందుకంటే..?




ఫుట్‌బాల్ ప్రేమికులు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న ఫిఫా ప్రపంచకప్ 2026 టోర్నీకి రంగం సిద్ధమైంది. జూన్ 12 నుంచి ఈ సాకర్ ప్రపంచకప్‌కు తెరలేవనుంది. అమెరికా, కెనడా, మెక్సికో సంయుక్తంగా ఈ టోర్నీకి ఆతిథ్యం ఇస్తున్నాయి. ప్రపంచవ్యాప్తంగా అత్యంత ఆదరణ కలిగిన క్రీడల్లో ఫుట్‌బాల్‌ది అగ్రస్థానం అని చెప్పడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు.ప్రతీ నాలుగేళ్లకు ఒకసారి జరిగే ఫిఫా ప్రపంచకప్ కోసం యావత్ ఫుట్‌బాల్ ప్రపంచం ఆసక్తిగా ఎదురుచూస్తోంది. కానీ భారత్‌లో మాత్రం ఫుట్‌బాల్ క్రేజ్ అంతంతమాత్రమే. కోల్‌కతా, కేరళ మినహా ఫుట్‌బాల్‌కు ఈ క్రికెట్ దేశంలో అంతగా ఆదరణ లేదు.ఫుట్‌బాల్ చూసే ఫ్యాన్స్ ఉన్నప్పటికీ.. క్రికెట్‌తో పోల్చితే ఆ సంఖ్య చాలా తక్కువ. దాంతోనే భారత్ మినహా అంతర్జాతీయంగా ప్రపంచకప్ మ్యాచ్‌ల ప్రసార హక్కులను నిర్వాహకులు ఇప్పటికే కేటాయించారు. కానీ భారత్‌లో మాత్రం ప్రసార హక్కుల కోసం ఎవరూ ముందుకురాలేదు.ఫుట్‌బాల్‌కు భారత్‌లో అంతగా ఆదరణ లేకపోడం, మ్యాచ్ టైమింగ్స్ భారత కాలమానానికి భిన్నంగా ఉండటం, ప్రసార హక్కుల ధరలు భారీ స్థాయిలో ఉండటంతో ఏ సంస్థ పెద్దగా ఆసక్తి చూపలేదు. ఈ క్రమంలో కేంద్ర ప్రభుత్వానికి చెందిన ప్రసారభారతిలో కనీసం కీలక మ్యాచ్‌లునైనా ఉచితంగా ప్రసారం చేయాలని ఢిల్లీ హైకోర్టులో ఓ పిటిషన్ దాఖలైంది. అయితే అది తమ బాధ్యత కాదని హైకోర్టులో ప్రసారభారతి స్పష్టం చేసింది. దాంతో ప్రపంచకప్ మ్యాచ్‌లను చూసే అవకాశం భారత అభిమానులకు లేకుండా పోయింది.ప్రపంచకప్‌లో మొత్తం 104 మ్యాచ్‌ల్లో 90 గేమ్స్ భారత కాలమానం ప్రకారం అర్ధరాత్రి సమయంలో ప్రారంభమవుతాయి. జూలై 20న జరగనున్న ఫైనల్ కూడా అర్ధరాత్రి 12.30 గంటలకు మొదలవుతుంది. ఆ సమయంలో మ్యాచ్‌లకు వ్యూయర్‌షిప్ పెద్దగా ఉండదనే ఏ సంస్థలు ప్రసార హక్కులు కొనుగోలు చేసేందుకు ఆసక్తి చూపడంలేదు.భారత్‌కు ఫుట్‌బాల్ జట్టు ఉన్నప్పటికీ.. ఇప్పటి వరకు ప్రపంచకప్ టోర్నీకి అర్హత సాధించలేదు. ఆసియా స్థాయి వరకే పోటీపడుతోంది. భారత ఫుట్‌బాల్ టీమ్ బైచుంగ్ భూటియా, సునీల్ ఛెత్రి వంటి ఆటగాళ్లు మాత్రమే అభిమానులకు తెలుసు. మిగతా వారి గురించి పెద్దగా తెలియదు.

# ఆ ముగ్గురి వల్లే ఈ విజయం సాధ్యమైంది: అజింక్య రహానే

బుధవారం ముంబై ఇండియన్స్ జట్టుపై 4 వికెట్ల తేడాతో విజయం సాధించిన కేకేఆర్ ప్లేఆఫ్స్ దిశగా మరో అడుగు ముందుకు వేసింది. గత 7 మ్యాచ్‌ల్లో కేకేఆర్‌కు ఇది 6వ విజయం కావడం విశేషం. ఈ సక్సెస్ క్రెడిట్ అంతా జట్టు సపోర్ట్ స్టాఫ్‌కే దక్కుతుందని కేకేఆర్ కెప్టెన్ అజింక్య రహానే భావోద్వేగంగా చెప్పుకొచ్చాడు. వరుస ఓటములతో జట్టు డీలా పడిన సమయంలో కోచ్, ఇతర సపోర్ట్ స్టాఫ్ ప్లేయర్లలో మానసిక ధైర్యాన్ని నింపారని రహానే కొనియాడాడు. ఈ సీజన్ ఆరంభంలో కేకేఆర్ ప్రదర్శన అత్యంత ఘోరంగా సాగింది. మొదటి 6 మ్యాచ్‌ల్లో జట్టుకు ఒక్క విజయం కూడా దక్కలేదు. 5 మ్యాచ్‌ల్లో ఓడిపోగా.. ఒక మ్యాచ్ వర్షం కారణంగా రద్దయింది. అలాంటి క్లిష్ట పరిస్థితుల నుంచి కేకేఆర్ జట్టు కోలుకున్న తీరు అమోఘం.ముంబైపై



కేకేఆర్ విజయం సాధించిన అనంతరం అజింక్య రహానే మాట్లాడుతూ.. “మొదటి 6 మ్యాచ్‌ల తర్వాత కూడా మాపై మాకున్న నమ్మకమే ఈ అద్భుతమైన విజయానికి కారణం. మేమంతా కూర్చొని ఓపెన్‌గా మాట్లాడుకున్నాం. మేము మంచి క్రికెట్ ఆడుతున్నప్పటికీ.. కీలక సమయాల్లో మ్యాచ్‌లను గెలవడం టీ20 ఫార్మాట్లో ఎంతో ముఖ్యం. 6 మ్యాచ్‌లు ఓడిపోయాక బ్రేక్ తీసుకున్నప్పుడు జట్టులో వాతావరణం చాలా భారంగా ఉంటుంది. కానీ మా సపోర్ట్ స్టాఫ్ జట్టులో సానుకూల వాతావరణానని నింపారు. అందుకే ఈ సక్సెస్ క్రెడిట్ అంతా వారికే దక్కుతుంది” అని అజింక్య రహానే భావోద్వేగంగా చెప్పుకొచ్చాడు.ఈ మ్యాచ్‌లో వరుణ్ చక్రవర్తి, సునీల్ నరైన్ బౌలింగ్‌ను మెచ్చుకుంటూనే.. యువ ప్లేయర్లు అనుకుల్ రాయ్, కార్తీక్ త్యాగిల ప్రదర్శనను అజింక్య రహానే ప్రత్యేకంగా అభినందించాడు. డొమెస్టిక్ సీజన్‌లో అద్భుతంగా రాణించి అదే నమ్మకంతో ఐపీఎల్‌లోకి అడుగుపెట్టిన వీరిద్దరూ.. ఒత్తిడితో కూడుకున్న సమయాల్లో బాధ్యతాయుతంగా బౌలింగ్ చేస్తూ జట్టు విజయాల్లో కీలక పాత్ర పోషిస్తున్నారని కెప్టెన్ అజింక్య రహానే కొనియాడాడు.ఇక ముంబై ఇండియన్స్‌పై 33 బంతుల్లో 6 ఫోర్ల సహాయంతో 45 పరుగుల కీలక ఇన్నింగ్స్ ఆడిన సీనియర్ బ్యాటర్ మనీష్ పాండేపై రహానే దిల్ గెలిచే కామెంట్స్ చేశాడు. “మనీష్ పాండే ప్రదర్శన పట్ల నేను చాలా సంతోషంగా ఉన్నాను. జట్టులో అవకాశం రానప్పుడు కూడా అతను నెట్స్‌లో కష్టపడిన తీరు, అతని సానుకూల దృక్పథం అద్భుతం. తుది జట్టులో చోటు దక్కనప్పుడు మానసికంగా బలంగా ఉంటూ బ్యాటింగ్, ఫీల్డింగ్‌పై కఠినంగా శ్రమించడం ఓ ఆటగాడిగా చాలా కష్టం. అలాంటి పరిస్థితుల్లో మనీష్ చూపించిన టీమ్ మైండ్‌సెట్ జట్టుకు ఎంతో అవసరం. ఈ మ్యాచ్‌లో అతను ఆడిన ఇన్నింగ్స్ జట్టుకు ప్రాణం పోసింది” అంటూ రహానే మనీష్ పాండేపై ప్రశంసల జల్లు కురిపించాడు.

# ఆ 5గురు ప్లేయర్లకు ముంబై టీమ్ టాటా..బైబై!

ఐపీఎల్ 2026 సీజన్లో 5సార్లు ఛాంపియన్ అయిన ముంబై ఇండియన్స్ జట్టు ఘోరంగా విఫలమైంది. ఆడిన 13 మ్యాచ్‌ల్లో కేవలం 4 విజయాలు మాత్రమే నమోదు చేసి.. ఏకంగా 9 మ్యాచ్‌ల్లో పరాజయం పాలై పాయింట్ల పట్టికలో 9వ స్థానానికి పడిపోయింది. గత ఆరేళ్లుగా ఒక్క ఐపీఎల్ ట్రోఫీ కూడా గెలవలేకపోయిన ముంబై యాజమాన్యం.. 2027 మెగా వేలానికి ముందు జట్టును పూర్తిగా ప్రక్షాళన చేయాలని భావిస్తోంది. ఇందులో భాగంగా జట్టులోని కొందరు అగ్రశ్రేణి ప్లేయర్లను విడుదల చేసేందుకు సిద్ధమైంది. ఆ జాబితాలో ఉన్న ఆ ఐదుగురు ఆటగాళ్లు ఎవరో ఇప్పుడు తెలుసుకుందాం.ముంబై ఇండియన్స్ విడుదల చేయబోయే ప్లేయర్ల జాబితాలో మొదటి పేరు.. అందరినీ షాక్ గురిచేసే పేరు కెప్టెన్ హార్దిక్ పాండ్యాదే. ఫ్రాంచైజీ ఎంతో నమ్మకంతో రోహిత్ శర్మను పక్కనపెట్టి హార్దిక్ పాండ్యాకు పగ్గాలు అప్పగించింది. కానీ పాండ్యా కెప్టెన్‌గా పూర్తిగా విఫలమయ్యాడు. ఈ సీజన్లో అటు బ్యాటింగ్‌లోనూ, ఇటు బౌలింగ్‌లోనూ కనీస ప్రభావం చూపలేకపోయాడు. దీనికి తోడు మైదానంలో హార్దిక్ వ్యూహాలు, నిర్ణయాలపై తీవ్ర విమర్శలు రావడంతో ముంబై భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని హార్దిక్ పాండ్యాను వదిలేయడం దాదాపు ఖాయంగా కనిపిస్తోంది.టీ20 స్పెషలిస్ట్ బ్యాటర్ సూర్యకుమార్ యాదవ్‌ను కూడా వచ్చే సీజన్లో వదిలిపెట్టే అవకాశం ఉందని వార్తలు వస్తున్నాయి. ఈ సీజన్లో సూర్య తన ఫామ్ అందుకోవడానికి తీవ్రంగా ఇబ్బందిపడ్డాడు. సూర్య బ్యాట్ నుంచి పరుగులు రావడం పూర్తిగా



నిలిచిపోయింది. అంతేకాకుండా కెరీర్ చివరి దశకు చేరుకుంటున్న సూర్య స్థానంలో భవిష్యత్తు కోసం యువ ఆటగాళ్లకు అవకాశం ఇవ్వాలని ముంబై యాజమాన్యం భావిస్తోంది. అందుకే సూర్యను విడుదల చేయాలనే కఠిన నిర్ణయానికి ముంబై యాజమాన్యం వచ్చే అవకాశం ఉంది.భారీ ధర వెచ్చించి కొనుగోలు చేసిన ఫాస్ట్ బౌలర్ దీపక్ చాహర్ కూడా ఈ సీజన్‌లో ముంబైకి పెద్ద తలనొప్పిగా మారాడు. ముంబై ఇండియన్స్ ఇతనిని రూ. 9.25 కోట్ల భారీ మొత్తానికి జట్టులోకి తెచ్చుకుంది. కానీ దీపక్ చాహర్ అటు పవర్‌ప్లేలోనూ, ఇటు డెత్ ఓవర్లలోనూ పరుగులు భారీగా సమర్పించుకున్నాడు. ఈ సీజన్‌లో ఆడిన 7 మ్యాచ్‌ల్లో కేవలం 6 వికెట్లు మాత్రమే తీసిన దీపక్ చాహర్.. ఏకంగా 10 కంటే ఎక్కువ ఎకానమీ రేటుతో బౌలింగ్ చేశాడు. ఈ పేలవ ప్రదర్శన కారణంగా దీపక్ చాహర్‌పై వేటు పడటం ఖాయమైంది.విదేశీ ప్లేయర్ల కోటాలో వెస్టిండీస్ ఆల్‌రౌండర్ షెర్ఫేన్ రూథర్‌ఫోర్డ్ స్థానం కూడా ప్రమాదంలో పడింది. మిడిల్ ఆర్డర్‌లో వేగంగా పరుగులు చేస్తూ మ్యాచ్‌లను ఫినిష్ చేస్తాడనే నమ్మకంతో అతనికి బాధ్యతలు అప్పగించారు. కానీ రూథర్‌ఫోర్డ్ వరుసగా తక్కువ పరుగులకే ఔట్ అవుతూ నిరాశపరిచాడు. జట్టును గెలిపించే ఒక్క ఇన్నింగ్స్ కూడా ఆడకపోవడంతో వచ్చే సీజన్ కోసం అతడిని కొనసాగించేందుకు ఫ్రాంచైజీ ఏమాత్రం ఆసక్తి చూపడం లేదు.యువ క్రికెటర్ రాబిన్ మింజ్‌పై కూడా జట్టు యాజమాన్యం నమ్మకం సడలింది. వేలంలో రూ. 65 లక్షలు పెట్టి కొనుగోలు చేసిన ఈ యువ ప్లేయర్‌కు ఈ సీజన్‌లో కొన్ని అవకాశాలు వచ్చాయి. కానీ వచ్చిన అవకాశాలను రాబిన్ మింజ్ ఏమాత్రం సద్వినియోగం చేసుకోలేకపోయాడు. బ్యాటింగ్‌లో రాణించలేకపోవడమే కాకుండా తుది జట్టులో స్థిరమైన స్థానాన్ని సంపాదించుకోవడంలో విఫలమయ్యాడు. దీంతో వచ్చే వేలానికి ముందే అతడిని కూడా ముంబై విడుదల చేయనుంది.

# బూతులు తిట్టిన వరుణ్ చక్రవర్తి!.. వీడియో వైరల్!!

ఐపీఎల్ 2026లో భాగంగా ముంబై ఇండియన్స్, కోల్‌కతా నైట్ రైడర్స్ జట్ల మధ్య జరిగిన మ్యాచ్ తీవ్ర ఉత్కంఠతో పాటు స్టేడియంలో హైవోల్టేజ్ డ్రామాకు వేదికైంది. ముంబై ఇన్నింగ్స్ సమయంలో కేకేఆర్ ప్లేయర్ల మధ్య జరిగిన ఓ పొరపాటు సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారింది. ఫామ్‌లో ఉన్న ముంబై బ్యాటర్ తిలక్ వర్మ ఇచ్చిన ఓ సులువైన క్యాచ్‌ను కేకేఆర్ ఫీల్డర్లు నేలపాలు చేశారు. మిస్టరీ స్పిన్నర్ వరుణ్ చక్రవర్తి ఆ క్యాచ్‌ను రెండు చేతులతో సురక్షితంగా అందుకునే సమయానికి వికెట్ కీపర్ అంగ్క్రిష్ రఘువంశీ చేసిన అత్యుత్సాహం వల్ల ఆ క్యాచ్ చేజారింది.ఫీల్డింగ్ సమయంలో వరుణ్ చక్రవర్తి క్యాచ్ కోసం ముందే కాల్ ఇచ్చినప్పటికీ.. అంగ్క్రిష్ రఘువంశీ బంతిని క్యాచ్ పట్టుకోవడానికి వరుణ్ వైపు దూకాడు. ఈ క్రమంలో ఇద్దరు గట్టిగా ఢీకొనడంతో వరుణ్ చక్రవర్తి చేతుల్లో పడిన బంతి కాస్తా కిందపడిపోయిది. తాను పట్టుకున్న క్యాచ్ ను కీపర్ నిర్లక్ష్యం వల్ల చేజార్చుకోవాల్సి రావడంతో వరుణ్ చక్రవర్తి స్టేడియంలోనే రఘువంశీపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశాడు. ఈ ఊహించని ఘర్షణ, డ్రామాను చూసి స్టేడియంలోని అభిమానులతో పాటు టీవీ ప్రేక్షకులు సైతం షాక్‌కు గురయ్యారు.అయితే ఈ క్యాచ్ డ్రాప్ వల్ల కేకేఆర్ జట్టుకు పెద్దగా నష్టం జరగలేదు. లభించిన లైఫ్ లైన్‌ను ముంబై బ్యాటర్ తిలక్ వర్మ అస్సలు ఉపయోగించుకోలేకపోయాడు. ఈ సీజన్‌లో ఇప్పటికే ఓ అద్భుతమైన సెంచరీతో ఫామ్‌లో ఉన్న తిలక్.. ఈ మ్యాచ్‌లో మాత్రం తీవ్రంగా నిరాశపరిచాడు. కేవలం 20 పరుగులు మాత్రమే చేసి ఔటయ్యాడు. తిలక్ వర్మ తక్కువ పరుగులు చేయడం ఒకెత్తయితే.. టీ20 మ్యాచ్‌లో వన్డే కంటే ఘోరంగా అత్యంత నిదానంగా బ్యాటింగ్ చేయడం అందరినీ ఆశ్చర్యపరిచింది. తిలక్ వర్మ ఈ 20 పరుగులు చేయడానికి ఏకంగా 32 బంతులు ఆడాడు, దీనితో తిలక్ వర్మ స్ట్రైక్ రేట్ కేవలం 62.5 గా నమోదైంది.ఈ మ్యాచ్‌తో తిలక వర్మ ఐపీఎల్ చరిత్రలోనే ఓ చెత్త రికార్డును మూటగట్టుకున్నాడు. ఐపీఎల్ చరిత్రలో 30 కంటే ఎక్కువ బంతులు ఆడి ఇంత తక్కువ స్ట్రైక్ రేట్ నమోదు చేయడం దాదాపు 14 ఏళ్ల తర్వాత ఇదే మొదటిసారి. ఇంతకుముందు



మే 2012లో జైపూర్‌లో రాజస్థాన్ రాయల్స్‌తో జరిగిన మ్యాచ్‌లో చెన్నై సూపర్ కింగ్స్ బ్యాటర్ మైఖేల్ హస్సీ 32 బంతుల్లో కేవలం 19 పరుగులు చేశాడు (స్ట్రైక్ రేట్ 59.37). మళ్లీ ఇన్నాళ్లకు తిలక్ వర్మ అంతటి పేలవమైన ప్రదర్శన చేయడంతో, ఇది అతని టీ20 కెరీర్‌లోనే ఒక పెద్ద మైనస్‌గా మిగిలిపోనుంది.

# రాంచీకి వెళ్లిన ధోని.. చెన్నై ప్లే ఆఫ్స్‌కి చేరితే మళ్లీ వెనక్కి వస్తాడా..

ఐపీఎల్‌లో చెన్నై సూపర్ కింగ్స్ అంటే ధోనీ.. ధోనీ అంటే చెన్నై సూపర్ కింగ్స్. ఆ జట్టుకు ధోనీ ఐదుసార్లు టైటిల్స్ అందించాడు. వయసు పెరుగుతున్నా, గాయాలు పాలవుతున్నా ధోనీని ఆ జట్టు వదులుకోవడం లేదు. దీంతో గతేడాది చివర్లో బ్యాటింగ్ వచ్చి అభిమానులను అలరించాడు. ఈ సీజన్‌లో కూడా అలాగే చేస్తాడని అందరూ అనుకున్నారు. అయితే అతడు ఇప్పటివరకు సీఎస్కే తరఫున బరిలోకి దిగలేదు. ఫిట్‌నెస్ సమస్యలతోనే అతడు ఒక్క మ్యాచ్ కూడా ఆడలేకపోయాడు సీఎస్కే ఇప్పటికే లీగ్ దశలో 13 మ్యాచ్‌లు ఆడేసింది. తన చివరి లీగ్ మ్యాచ్‌ను గుజరాత్ టైటాన్స్‌తో ఈ రోజు (గురువారం) అహ్మదాబాద్‌లో ఆడనుంది. ఈ మ్యాచ్‌లో అయినా ధోనీ ఆడతాడని అభిమానులు ఆశలు పెట్టుకున్నారు. అయితే వారికి నిరాశ తప్పడం లేదు. ఎందుకంటే ధోనీ అహ్మదాబాద్‌కు కాకుండా రాంచీ వెళ్లాడు. ఎందుకు వెళ్లాడనేది తెలియదు




కానీ, ఈ రోజు మ్యాచ్‌కు మాత్రం అందుబాటులో ఉండడం లేదుప్రస్తుతం సీఎస్కే 12 పాయింట్లతో ఏడో స్థానంలో ఉంది గుజరాత్‌తో మ్యాచ్‌లో గెలిస్తే సీఎస్కే ఖాతాలో 14 పాయింట్లు ఉంటాయి. పంజాబ్, కేకేఆర్, ఆర్ఆర్ తమ చివరి మ్యాచ్‌ల్లో ఓడిపోతే సీఎస్కేకు ప్లే ఆఫ్స్‌కు చేరే అవకాశం వస్తుంది. ఒకవేళ అద్భుతం జరిగి చెన్నై జట్టు ప్లే ఆఫ్స్‌కు చేరితే ధోనీ ఆడతాడని వార్తలు వస్తున్నాయి. మరి, ధోనీని మరోసారి మైదానంలో చూడాలనుకునే అభిమానుల ఆశలు నెరవేరుతాయో లేదో చూద్దాం.

# ముంబై ఇండియన్స్ చేతిలో 5 జట్ల భవితవ్యం..!

ఐపీఎల్ 2026 సీజన్ ప్లే ఆఫ్స్ సమరం రసవత్తరంగా మారింది. ఇప్పటికే మూడు బెర్తలను డిఫెండింగ్ ఛాంపియన్ రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు(ఆర్‌సీబీ), సన్‌రైజర్స్ హైదరాబాద్, గుజరాత్ టైటాన్స్ ఖరారు చేసుకోగా.. నాలుగో స్థానం కోసం ఐదు జట్లు పోటీపడుతున్నాయి. రాజస్థాన్ రాయల్స్‌కు ఎక్కువ అవకాశాలు ఉండగా.. పంజాబ్ కింగ్స్, కోల్‌కతా నైట్‌రైడర్స్‌కు సమాన అవకాశాలు ఉన్నాయి. చెన్నై సూపర్ కింగ్స్, ఢిల్లీ క్యాపిటల్స్ అదృష్టాన్ని నమ్ముకున్నాయి.అయితే ‘మాయల ఫకీరు’ ప్రాణ రహస్యం చిలక గూటిలో ఉన్నట్లు.. ఇప్పుడు ఈ ఐదు జట్ల భవితవ్యం ముంబై ఇండియన్స్ చేతిలో ఉంది. ఇప్పటికే ముంబై ఇండియన్స్ 13 మ్యాచ్‌ల్లో 9 పరాజయాలతో అట్టడుగు స్థానంలో నిలిచి టోర్నీ నుంచి నిష్క్రమించింది. అందరికన్నా ముందే ఇంటి బాట పట్టినా.. ఇప్పుడు కింగ్ మేకర్‌గా మారింది. ఆదివారం ముంబై ఇండియన్స్, రాజస్థాన్ రాయల్స్ మ్యాచ్ ఫలితంతో ప్లే ఆఫ్స్ చేరే జట్టు ఏంటా? అనేది తెలిపోనుంది.13 మ్యాచ్‌ల్లో 7 విజయాలు 14 పాయింట్స్‌తో నాలుగో స్థానంలో నిలిచిన రాజస్థాన్ రాయల్స్ ఆదివారం వాంఖడే వేదికగా ముంబై ఇండియన్స్‌తో తమ ఆఖరి మ్యాచ్ ఆడనుంది. మధ్యాహ్నం 3.30 గంటలకు ప్రారంభమయ్యే ఈ మ్యాచ్‌లో విజయం సాధిస్తేనే రాజస్థాన్ రాయల్స్ టోర్నీలో ముందడుగు వేస్తోంది. లేదంటే టోర్నీ నుంచి నిష్క్రమించాల్సి వస్తుంది. రాజస్థాన్ రాయల్స్ గెలిస్తే 16 పాయింట్స్‌తో ఏ జట్టుతో సంబంధం లేకుండా ప్లే ఆఫ్స్ బెర్త్ దక్కించుకుంటుంది.ఒకవేళ ఈ మ్యాచ్‌లో రాజస్థాన్ రాయల్స్ ఓడితే పంజాబ్ కింగ్స్(లక్నోపై గెలిస్తే), చెన్నై సూపర్ కింగ్స్(గుజరాత్ టైటాన్స్‌పై గెలిస్తే), కోల్‌కతా నైట్‌రైడర్స్, ఢిల్లీ క్యాపిటల్స్ ప్లే ఆఫ్స్ రేసులో నిలుస్తాయి. దాంతోనే ముంబై ఇండియన్స్ ఇప్పుడు



కింగ్ మేకర్‌గా మారింది.లక్నోసూపర్ జెయింట్స్‌పై తమ ఆఖరి లీగ్ మ్యాచ్ గెలిస్తే పంజాబ్ కింగ్స్ ఖాతాలో 15 పాయింట్స్ చేరుతాయి. కేకేఆర్ తమ ఆఖరి లీగ్ మ్యాచ్ ఢిల్లీ క్యాపిటల్స్‌ను ఓడిస్తే 15 పాయింట్స్‌తో పంజాబ్ కింగ్స్‌తో సమంగా నిలుస్తోంది. అప్పుడు నెట్ రన్‌రేట్ మెరుగ్గా ఉన్న జట్టు టోర్నీలో ముందడుగు వేస్తోంది.అలా కాకుండా పంజాబ్ లక్నో చేతిలో, ఢిల్లీ చేతిలో కేకేఆర్ ఓడితే.. 13 పాయింట్లతో రెండు జట్లు ప్లే ఆఫ్స్ రేసు నుంచి తప్పుకుంటాయి. చెన్నై సూపర్ కింగ్స్.. గుజరాత్ టైటాన్స్ గెలిస్తే, ఢిల్లీ క్యాపిటల్స్ కేకేఆర్‌ను ఓడిస్తే.. రాజస్థాన్ రాయల్స్(ముంబై చేతిలో ఓడితే)తో సమంగా 14 పాయింట్స్‌తో నిలుస్తాయి.




# 23న భోపాల్‌లో పెద్ది సందడి




రామ్ చరణ్ హీరోగా బుచ్చిబాబు దర్శకత్వంలో రానున్న చిత్రం 'పెద్ది'. జూన్ 4న ప్రేక్షకుల ముందుకురానుంది. ఈ నేపథ్యంలో ప్రముఖ నగరాల్లో దీని స్పెషల్ ఈవెంట్‌ను నిర్వహించాలని టీమ్ భావిస్తోంది. తాజాగా ముంబయిలో ట్రైలర్ లాంచ్ ఈవెంట్ జరిగిన విషయం తెలిసిందే. దీని తర్వాత మే 23న మధ్యప్రదేశ్‌లోని భోపాల్‌లో ఏఆర్ రెహమాన్‌తో లైవ్ కాన్సర్ట్‌ను నిర్వహించనున్నారు. భారీ స్థాయిలో జరగనున్న ఈ ఈవెంట్ కోసం టీమ్ పనులు ప్రారంభించింది. తాజాగా భోపాల్‌లోని బీహెచ్ఈఎల్ గ్రౌండ్స్‌లో పూజా కార్యక్రమాన్ని నిర్వహించింది. ఇప్పటికే 'పెద్ది'నుంచి వచ్చిన రెండు పాటలు సూపర్ హిట్‌గా నిలిచి కోట్లలో వ్యూస్‌ను సొంతం చేసుకున్నాయి. ఇప్పుడు స్పెషల్ సాంగ్ రానుండడంతో అందరిలో ఆసక్తి నెలకొంది. 'పెద్ది'లో స్పెషల్ సాంగ్ హైలైట్‌గా నిలుస్తుందని ఇటీవల ఓ ఇంటర్వ్యూలో బుచ్చిబాబు తెలిపారు. ఆ పాట ఏఆర్ రెహమాన్ మ్యూజిక్ బ్లాస్ట్ అని పేర్కొన్నారు. ఇక తాజాగా విడుదలైన 'పెద్ది' ట్రైలర్ అన్ని భాషల్లో కలిపి 63 మిలియన్ల వ్యూస్ వచ్చినట్లు టీమ్ తెలిపింది. అన్ని సోషల్ మీడియా వేదికల్లోనూ అది ట్రెండింగ్‌లో ఉందని పేర్కొంది. రామ్‌చరణ్‌కు జోడీగా జాన్వీకపూర్ నటిస్తోన్న ఈ సినిమాలో శివరాజ్ కుమార్, జగపతి బాబు కీలకపాత్రల్లో కనిపించనున్నారు.



# లెహంగా సోయగాలతో మైమరపిస్తున్న నభా నటేష్!



ఇటు తమ అందాలను ఆరబోయడమే కాకుండా అటు తమ సినిమా ప్రమోషన్ కార్యక్రమాలను కూడా చేపడుతూ సోషల్ మీడియాలో మరింత బిజీ అయిపోయారు సెలబ్రిటీలు. ఒకరి తర్వాత ఒకరు తమ అందాలను ఆరబోయడమే కాకుండా.. ఒకరిని మించి మరొకరు గ్లామర్ డోస్ పెంచి మరీ కుర్ర కారుకు నిద్ర లేకుండా చేస్తున్నారు. అలాంటి వారిలో నభా నటేష్ కూడా ఒకరు. అందం, అభినయంతో, నటనతో ప్రేక్షకులను అలరిస్తున్న ఈ ముద్దుగుమ్మ.. ఈ మధ్యకాలంలో సోషల్ మీడియాలో మరింత యాక్టివ్ అయిపోయింది. రోజుకొక ట్రెండీ అవుట్ ఫిట్ తో దర్శనమిస్తూ గ్లామర్ వలకబోస్తూ కుర్రాళ్ల గుండెల్లో గుబులు పుట్టిస్తోంది. అందులో భాగంగానే తాజాగా మరోసారి లెహంగా అందాలతో ప్రేక్షకులను మెస్మరైజ్ చేయడానికి సిద్ధం అయిపోయింది ఈ ముద్దుగుమ్మ. సియా ఫ్యాషన్ బొటిక్ డిజైన్ చేసిన ఆరెంజ్ కలర్ లెహంగా ధరించి తన అందాలతో మెస్మరైజ్ చేసింది. ముఖ్యంగా మనోజ్ఞ గొల్లపూడి స్టైలింగ్ తో తన లుక్ ను మరింత పర్ఫెక్ట్ గా మార్చుకుంది. ప్రముఖ ఫోటోగ్రాఫర్ సందీప్ క్లిక్ మనిపించిన ఈ ఫోటోలలో మరింత అందంగా కనిపిస్తోందని చెప్పవచ్చు. హెవీ బ్యాంగిల్స్ ధరించిన ఈమె.. చెవి దిద్దులతోపాటు దానికి కాంబినేషన్లో సింపుల్ నెక్ చౌకర్ ను ధరించి ఆకట్టుకుంటుంది. మొత్తానికైతే కాటుక కళ్ళతో ఆకట్టుకున్న ఈమె లెహంగా సోయగాలతో ప్రేక్షకులను అలరించడమే కాకుండా "పురాణం.. అద్భుతాలతో నిండిన కథ" అంటూ క్యాప్షన్ కూడా జోడించింది. ఇక ప్రస్తుతం నభా షేర్ చేసిన ఈ లెహంగా గ్లామర్ పిక్స్ అభిమానులను విపరీతంగా ఆకట్టుకుంటున్నాయి.చిక్ మంగళూరు జిల్లాకి చెందిన నభా నటేష్ బ్యాచిలర్ ఆఫ్ ఇంజనీరింగ్ పూర్తి చేసి మోడల్ గా తన కెరీర్ ను మొదలుపెట్టింది. 2015లో శివరాజ్ కుమార్ తో కలిసి వజ్రకాయ అనే కన్నడ చిత్రం ద్వారా నటిగా అరంగేట్రం చేసిన ఈమె.. తెలుగులో మాత్రం నన్ను దోచుకుందువటే అనే చిత్రం ద్వారా ప్రేక్షకులను పలకరించింది. ఆర్ఎస్ నాయుడు దర్శకత్వంలో సుధీర్ బాబు హీరోగా నటించిన ఈ సినిమాలో తన నటనతో ప్రేక్షకులను ఆకట్టుకుంది. ఇకపోతే ఈమెకు మంచి గుర్తింపును అందించిన చిత్రం మాత్రం ఇస్మార్ట్ శంకర్. పూరీ జగన్నాథ్ దర్శకత్వంలో రామ్ పోతినేని హీరోగా నటించిన ఈ సినిమాలో ఈమెతో పాటు నిధి అగర్వాల్ కూడా మరో హీరోయిన్గా నటించి మంచి విజయాన్ని తన ఖాతాలో వేసుకుంది. చివరిగా డార్లింగ్ సినిమాతో ప్రేక్షకులను పలకరించిన ఈమె తాజాగా నిఖిల్ తో స్వయంభు, విరాట్ కర్ణతో నాగబంధం, అలాగే టైసన్ నాయుడు అనే చిత్రాలలో నటిస్తోంది. ముఖ్యంగా స్వయంభు సినిమా పీరియడ్ యాక్షన్ డ్రామాగా ప్రేక్షకుల ముందుకు త్వరలో రానుండగా.. అటు అభిషేక్ నామా దర్శకత్వంలో వస్తున్న నాగబంధం సినిమా కూడా ఈ ఏడాది ప్రేక్షకుల ముందుకు రానుంది. అలాగే టైసన్ నాయుడు సినిమాలో కూడా నటిస్తోంది. ఏదేమైనా వరుస పాన్ ఇండియా చిత్రాలలో నటిస్తూ పాన్ ఇండియా వైడ్ గుర్తింపు తెచ్చుకోవాలని ప్రయత్నం చేస్తోంది ఈ ముద్దుగుమ్మ.

# బ్యూటీల స్ట్రాంగ్ రీఎంట్రీ కష్టం కాదు.. కానీ..




ఒకప్పుడు టాలీవుడ్ లో స్టార్ హీరో సినిమా అనగానే హీరోయిన్ గా కొందరి పేర్లు ఫిక్స్ అన్నట్టే ఉండేది. ఒక దశలో దర్శకనిర్మాతలకు లక్కీ ఛార్మ్ లా మారిన కొందరు హీరోయిన్లు ఇప్పుడు తెలుగు తెరపై అరుదుగా కనిపిస్తుండటం ఆసక్తికర చర్చకు దారితీస్తోంది. కొత్త హీరోయిన్ల ఎంట్రీ, పాన్ ఇండియా ట్రెండ్, వరుస ఫ్లాపులు వారి కెరీర్ గ్రాఫ్ ను మార్చేశాయనే అభిప్రాయం వినిపిస్తోంది.ఇప్పుడు ఆ చర్చలో ఎక్కువగా వినిపిస్తున్న పేర్లు కీర్తి సురేష్, పూజా హెగ్డే, కృతి శెట్టి. ముందుగా కీర్తి సురేష్ విషయానికి వస్తే.. నటనకు ప్రాధాన్యత ఉన్న పాత్రలతో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుంది. ముఖ్యంగా మహానటి తర్వాత ఆమె రేంజ్ జాతీయ స్థాయికి వెళ్ళిపోయింది. ఆ సినిమా తర్వాత తెలుగులో మరింత బిజీ అవుతారని భావించినా.. పలు ప్రాజెక్టులు ఆశించిన ఫలితాలను ఇవ్వలేదు. దీంతో కమర్షియల్ రేసులో ఆమె స్పీడ్ తగ్గింది. ప్రస్తుతం తమిళ, హిందీ సినిమాలపై కీర్తి ఎక్కువగా ఫోకస్ పెట్టినట్లు తెలుస్తోంది. అయినప్పటికీ స్ట్రాంగ్ స్టోరీ, మంచి పాత్ర దొరికితే టాలీవుడ్ లో ఆమె మళ్లీ గ్రాండ్ కంబ్యాక్ ఇవ్వగలదనే నమ్మకం అభిమానుల్లో ఉంది.ఇక పూజా హెగ్డే ఒక దశలో స్టార్ హీరోల ఫస్ట్ ఛాయిస్ గా నిలిచింది. వరుసగా పెద్ద హీరోల సినిమాల్లో నటిస్తూ టాప్ హీరోయిన్ స్థాయికి చేరుకుంది. గ్లామర్, డాన్స్, స్క్రీన్ ప్రెజెన్స్ తో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుంది. కానీ ఇటీవల చేసిన కొన్ని భారీ సినిమాలు బాక్సాఫీస్ వద్ద నిరాశపరచడంతో ఆమె కెరీర్ కాస్త స్లో అయింది. ప్రస్తుతం బాలీవుడ్, తమిళ ఇండస్ట్రీలపై పూజా ఎక్కువ దృష్టి పెట్టినట్లు సమాచారం. కానీ తెలుగులో ఆమె క్రేజ్ పూర్తిగా తగ్గలేదని, సరైన సినిమా పడితే మళ్లీ బిజీ హీరోయిన్ గా మారే అవకాశం ఉంది.కృతి శెట్టి పరిస్థితి మరింత ఆసక్తికరంగా మారింది. ఉప్పెన సినిమాతో వచ్చిన భారీ క్రేజ్ ఆమెను ఒక్కసారిగా స్టార్ డమ్ కు తీసుకెళ్లింది. వరుస అవకాశాలు, యూత్ లో ఫాలోయింగ్ వల్ల కెరీర్ జెట్ స్పీడ్ లో వెళ్లింది. కానీ అదే వేగంతో వచ్చిన ఫ్లాపులు కెరీర్ పై ప్రభావం చూపించాయి. ముఖ్యంగా కథల ఎంపికలో పొరపాట్లు ఆమెకు మైనస్ అయ్యాయి. ప్రస్తుతం తమిళం, మలయాళ సినిమాల్లో అవకాశాలు అందుకుంటున్న కృతి.. అక్కడ మంచి హిట్ సాధిస్తే తిరిగి తెలుగులో అవకాశాలు పెరిగే ఛాన్స్ ఉందని టాక్ వినిపిస్తోంది.ఇప్పుడున్న పరిస్థితుల్లో దర్శక నిర్మాతలు కొత్త ఫేస్ ల వైపు ఎక్కువగా మొగ్గు చూపుతున్నారనే చర్చ సాగుతోంది. పాన్ ఇండియా మార్కెట్ పెరగడం, సోషల్ మీడియాలో కొత్త హీరోయిన్లకు భారీ రీచ్ రావడం

# పెద్దికి లైన్ క్లియర్!.. ఆ ప్రెస్ నోట్ ఫేకా- అసలేం జరుగుతోంది?

టాలీవుడ్ లో గత కొన్ని రోజులుగా థియేటర్ల పర్సంటేజీ విధానం చుట్టూ జరుగుతున్న చర్చలు కొత్త మలుపు తిరిగాయి. ముఖ్యంగా పెద్ది సినిమా విడుదలకు ఎలాంటి అడ్డంకులు లేవంటూ సోషల్ మీడియాలో వైరల్ అయిన ఓ ప్రెస్ నోట్ ఇప్పుడు మరింత గందరగోళానికి దారి తీసింది. తెలుగు ఫిల్మ్ ఛాంబర్ పేరుతో బయటకు వచ్చిన ఆ నోట్ పై ఛాంబర్ అధ్యక్షుడు దగ్గుబాటి సురేష్ బాబు స్పందించడం ఇప్పుడు హాట్ టాపిక్ గా మారింది. ఎక్స్ లో వైరల్ అయిన ఆ ప్రెస్ నోట్ లో పెద్ది మూవీ రిలీజ్ కు నిర్మాతలు, డిస్ట్రిబ్యూటర్లు, ఎగ్జిబిటర్ల మధ్య ఉన్న సమస్యలు పరిష్కారమయ్యాయని పేర్కొన్నారు. అంతేకాదు.. సింగిల్ స్క్రీన్ థియేటర్లలో పర్సంటేజీ విధానం అమలు, టికెట్ రేట్ల పెంపు, ప్రీమియర్ షోల రేట్లు వంటి కీలక అంశాలపై కూడా నిర్ణయాలు తీసుకున్నట్లు అందులో వివరించారు. దీంతో ఇండస్ట్రీలో చాలా మంది నిజంగానే ఛాంబర్ ఒక నిర్ణయానికి వచ్చిందని భావించారు.




కానీ ఆ వ్యవహారానికి అసలు ట్విస్ట్ ఇచ్చింది సురేష్ బాబు రెస్పాన్స్. ఛాంబర్ నుంచి అధికారికంగా ఎలాంటి ప్రెస్‌నోట్ విడుదల కాలేదని, వైరల్ అవుతున్న నోట్ ఫేక్ అని ఆయన స్పష్టం చేశారు. ముఖ్యంగా సింగిల్ స్క్రీన్లలో పర్సంటేజీ విధానంపై ఇంకా ఎలాంటి తుది నిర్ణయం తీసుకోలేదని చెప్పడం ఇప్పుడు మరిన్ని అనుమానాలకు తావిస్తోంది.లేక పర్సంటేజీ విధానమా? అన్న అంశంపై తీవ్ర చర్చలు జరుగుతున్నాయి. చిన్న సినిమాల నుంచి భారీ బడ్జెట్ చిత్రాల వరకు ఆ అంశం ప్రభావం చూపే అవకాశం ఉండటంతో ఇండస్ట్రీ పెద్దలు ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేశారు. ప్రత్యేకంగా పెద్ది చిత్రాన్ని అద్దె విధానంలో ప్రదర్శించలేమని కొందరు ఎగ్జిబిటర్లు చెప్పినట్లు ప్రచారం జరిగింది. మరోవైపు నిర్మాతల వర్గం పర్సంటేజీ విధానం వైపు మొగ్గు చూపుతున్నట్టు సమాచారం. ఇలాంటి సమయంలోనే ఛాంబర్ లెటర్ హెడ్ పై సురేష్ బాబు సంతకం లేకుండా ఓ ప్రెస్ నోట్ బయటకు రావడం గమనార్హం.. కానీ.. వైరల్ నోట్ లో ఏపీ, తెలంగాణలో టికెట్ రేట్లు పెంచితే అదనంగా 7.5 శాతం వాటా చెల్లించాలనే ప్రతిపాదన కూడా కనిపించింది. అలాగే ప్రీమియర్ షోల కోసం ం, ః, అ సెంటర్ల వారీగా ఫిక్స్ చేసిన రేట్లు కూడా అందులో పేర్కొన్నారు. భవిష్యత్తులో కొత్త పర్సంటేజీ విధానం తీసుకురావాలని ఇండస్ట్రీ పెద్దలు అంగీకరించారని అందులో రాసి ఉంది. అయితే ఇప్పుడు రెండు ప్రశ్నలు వినిపిస్తున్నాయి. ఒకటి.. ఛాంబర్ అధికారిక అనుమతి లేకుండా ఆ నోట్ ను ఎవరు విడుదల చేశారు? రెండోది.. నిజంగానే ఏదైనా ఒప్పందం జరిగిందా కంటే ఇప్పుడు ఆ ఫేక్ ప్రెస్ నోట్ వ్యవహారమే పెద్ద చర్చగా మారింది. పర్సంటేజీ విధానంపై ఇంకా క్లారిటీ రాకపోవడంతో నిర్మాతలు, ఎగ్జిబిటర్లు, డిస్ట్రిబ్యూటర్ల మధ్య చర్చలు మరికొంతకాలం కొనసాగనున్నట్లు కనిపిస్తోంది.

Printed and Published and Owned by **Dr. K. HARINATHA REDDY** on behalf of **Abhyudaya Publications, cell : 098483 34101, Printed at Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh and Published From **Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh, **Editor : Gudur Gopal**, **RNI No. APTEL/2012/46940,** e-mail: **sreechakratelugu@gmail.com.**